సంపుటము 11 సంచిక 51 Regd H45 Estd 1925

గోలకొండ పత్రిక

హైదరాబాదు, మంగళవారం 8-6-1957 సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ 4 పేజీల 7 నయా పైసలు

ఆంధ్రప్రదేశ్‌లో వరద నిరోధ కృషి

హైదరాబాద్, జూన్ 17

ఆంధ్రప్రదేశ్‌లో వరద నిరోధకపథకాల కోసం కేంద్రం 35 కోట్లు కేటాయించిందనీ యీ యేడాదికి 49 లక్షలు విడిగా ఉంచబడ్డాయనీ మరో 19, 18 లక్షల విలువచేసే 8 కొత్త పథకాలు కూడా చేర్చబడ్డాయనీ ఇరిగేషన్ మంత్రి శ్రీ జె. వి. నర్సింగరావు తెలిపారు బుడమేరుమళ్ళింపు పథకం ఫలితాలు గమనించిన తర్వాతనే వరద నిరోధక పథకాన్ని ఇతర ప్రణాళికలకు అమలు జరుపుతామనీ కూడా ఆయ పేర్కొన్నారు బుడమేరుకు నందిగామ వద్ద కట్టే రిజర్వాయర్‌లో (8 మైళ్ళ కట్ట) నిలిచే 1500 మెట్రిక్ క్యూబిక్ అడుగుల నీటితో కాల్వలద్వారా విజయవాడ తాలూకాలోని 13 వేల ఎకరాలు సాగవుతాయి పథకం ఖర్చు 37 2 లక్షలు.

10600 మైళ్లు నడచిన 'పదయాత్రా చక్రవర్తి'

హైదరాబాద్, జూన్ 17

మాజీ హైదరాబాదు ప్రభుత్వ ఉద్యోగి సోరాబ్జీ కావాజీ మధోరా ఇప్పటికి 10 వేల 600 మైళ్లు నడచి తన దక్షిణ భారత పదయాత్రను ముగించారు ఆయన ఢిల్లీ నుండి హైదరాబాదుల మధ్య మూడుసార్లు కాలినడకన తిరిగిన విషయం పాఠకులెరిగినదే ఆయన వయస్సు 43

కావాజీకి 10 భాషలు తెలుసు, ఆయన ఇప్పుడు విదేశ పర్యటనను కూడా కాలినడకనే ప్రారంభించడానికి తలపోస్తున్నాడు, ఆయన తన పదయాత్రలో వెంట 40 పౌండ్ల బరువును మోస్తూ రోజుకు 10 మైళ్ళు నడుస్తాడు

100604

అమ్మకంపన్ను రేటు హెచ్చింపు తెలంగాణ్యారంటీకే విరుద్ధం

"అసలు ఇక్కడ పెంచాల్సిన అవసరం కూడా లేదు"

సవరింపబడేవరకూ యోకు వ్యాపారస్తుల హడ్తాల్

అవినీతి పెరగటానికి అవకాశం ఉందని వ్యాపారస్తుల హెచ్చరిక

సికింద్రాబాద్, జూన్ 17

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని ఆంధ్ర ప్రాంతంలో అయితే మద్య నిషేధంవల్ల ఏర్పడేలోటు ఆదాయాన్ని భర్తీ చేసుకోడానికి అమ్మకంపన్ను రేటు అధిక్యాన్ని ఉద్దేశించి ఉండవచ్చునుగాని అటువంటి అవసరం లేకుండానే తెలంగాణ ప్రాంతంలో కూడా యీ నెల 15 నుండి మునుపటికన్న రెండున్నర రెట్లు ఎక్కువ రేటును అమలు పరుస్తూ ప్రభుత్వం చట్టాన్ని తెచ్చినందుకు నేడు వర్తక శ్రముఖులు తమ తీవ్ర అసంతృప్తిని వెల్లడించారు

తెలంగాణకు యివ్వబడిన గ్యారంటీలకు యీ నూతన అమ్మకం పన్ను వ్యతిరేకమని కూడా తెలుపబడింది ఈ అమ్మకం పన్ను రేటును తెలంగాణ ప్రాంతానికి ఉద్దేశింపబడిన ప్రాంతీయ సంఘానికి నివేదించాలని సూచించబడుతున్నది [illegible] హైదరాబాదు నగరంలోని వస్త్ర వ్యాపారస్తులూ కొత్త అమ్మకం పన్ను రేటు అమలును నిరసిస్తూ గత శనివారం నుండి జరుపుతున్న హడ్తాల్‌ను విజయవంతం కావించేందుకు యితర వ్యాపారస్తులు మద్దతును కూడా సాధించాలని తలపెట్టారు

తెలంగాణ ప్రాంతానికి, సికింద్రాబాద్ టోకు వ్యాపార మార్కెట్ ముఖ్యమైన వస్త్ర వ్యాపార కేంద్రం

వస్త్ర వ్యాపారస్తుల హడ్తాల్ ప్రభుత్వం తమ నిర్ణయాన్ని సవరించుకొనేవరకూ కొనసాగించాలనికూడా నిర్ణయం గైకొనబడింది

ఈ హడ్తాల్‌వల్ల స్థానిక టోకు దుకాణాల్లో దాదాపు కోటి రూపాయల విలువగల వస్త్రం పడి ఉందని నేడు విలేఖరుల గోష్ఠిలో సికింద్రాబాద్ వస్త్ర వ్యాపారస్తుల సంస్థ అధ్యక్షుడు శ్రీ బెల్లె కుమారస్వామి తెలియ బరిచారు ఇంతమాత్రాన మార్కెట్‌లో కృత్రిమపు వస్త్రపు కొరత ఏమాత్రం ఏర్పడబోదనీ, ధరలు పెరుగబోవనీ దాదాపు నెల రోజుల వ్యాపారానికి సరిపడగల స్టాకు చిల్లర వ్యాపారస్తులవద్ద ఉన్నదనీ శ్రీ బి కుమారస్వామి అన్నారు

అమ్మకంపన్ను కొత్త రేటువల్ల వస్త్ర వ్యాపారానికే దెబ్బతగలడం కాక కొనుగోలు దారుకుకూడా ఎంతోనష్టమని ఆయన అన్నారు వస్త్రంపై ఏకముఖ అమ్మకంపన్ను విధించడం మంచిది అంతేకాదు చట్టంలో అనేక కష్టనష్టాలున్నాయి చిన్న చిన్న నేరాలుచేస్తేచాలు జైలు శిక్షకు చట్టంలో అవకాశం కల్పించారు కొత్త అమ్మకం పన్ను అమలు పరిస్తే భారీఎత్తున పన్ను ఎగవేత సంభవించగలదనీ అనినీతి విస్తరిల్లగలదనీ కూడా శ్రీ బి కుమారస్వామి హెచ్చరించారు

ప్రస్తుతం జూన్ 15 నుండి అమల్లోకి వచ్చిన అమ్మకం పన్ను రేటు ప్రకారం ఆంధ్ర ప్రాంతంలో వలెనే తెలంగాణ ప్రాంతంలో కూడా మొదటి అమ్మకంమీద సూపర్ పైన్ వస్త్రానికి రూపాయికి 9 నయా పైసలు మీడియం వస్త్రానికి 6 నయా పైసలు, ముతక బట్టకు 3 నయా పైసలూ వసూలు చేయబడుతాయి (పాతరేట్లు పై వరుసలో 6 నయా పైసలు, 3 నయా పైసలు, 3 నయా పైసలు)

[illegible] జరుగుతున్న హడ్తాలువల్ల హైదరాబాదులో 100 దుకాణాలు మూసివేయ బడుతున్నాయి వెయ్యిమంది గుమాస్తాలు కూడా నష్టపోతున్నారు అంతేకాక లారీ డ్రైవర్లు, క్లీనర్లు ఇతర సేవకులు అనేకులు నిరుద్యోగం పాలవుతున్నారు

వర్తకుల అభిప్రాయాలు ఆర్థిక మంత్రికి మెమోరాండం ద్వారా తెలుపుకున్నప్పటికీ నిర్లక్ష్యంచేసి బిల్లు ఆమోదించ బడింది

క్లాత్ మర్చెంట్స్ సంస్థ కార్యదర్శి శ్రీ కోకల రాజయ్యకూడా నేడు విలేఖరుల గోష్ఠిలో పాల్గొన్నారు

పట్టుపగలు నడిబజార్లో 15 వేల దోపిడీ

బొంబాయి ఏరీమిల్క్ కాలనీ శకటంమీద దాడి; ఇరువురికి గాయాలు

బొంబాయి, జూన్ 17

ఈవేళ పట్టపగలు రివాల్వర్లు, ఇతర మారణాయుధాలు ధరించి సిద్ధమైవచ్చిన ఒకజట్టు ఏరీమిల్క్ కాలనీ శకటంమీద నడిబజారులో దాడిచేసి రు. 14784 లు అపహరించి పరారీ అయింది

ఈ దోపిడీ జరుపడం కోసం దొంగలజట్టు వాచ్‌మన్‌మీద కాల్పులు జరిపింది, శకటండ్రయివరును కత్తితో పొడిచింది పోలీసులు వచ్చియీగాయపడిన యిరువురినీ తక్షణమే ఆసుపత్రికి పంపారు

ఈవేళ వివిధ నగర కేంద్రాలనుండి పాలఅమ్మకం జావతు ధనాన్ని సేకరించుకొని ఏరీ మిల్కు కాలనీ శకటం ప్రయాణం చేస్తున్నది ఈ శకటంలో అప్పుడు వసూలయిన డబ్బు 86 వేల వరకూ ఉంది

శకటం రాకూర్ చ్వార్, కార్నీ రోడ్ల ఇంజక్షన్ వద్దకు వచ్చేసరికి ఒక బ్లూకారు దాన్ని దాటి ముందుకు పోయి అడ్డంగా ఆగింది శకటం డ్రైవరు తనకాన్ ఆపివేశాడు వెంటనే బ్లూకారులోనుండి సాయుధులయిన 5 గురు దిగివచ్చి వాన్‌లోని వారిమీద రాడివేశారు వెనుక తలపులు తెరిచినారు డబ్బుఉన్న రెండు ఉక్కుపెట్టెలను తమ కారులోకి చేరవేశారు

అసలు ఏమి జరుగుతున్నదో ఆ ప్రాంతాలవారు ఎవరూ గమనించక పోవడమే కొంగలకారు అదృశ్యమైంది

ఈ అర్ధరాత్రి వరకూ కూడా బొంబాయి సిఐడి శాఖ వారు ప్రతిసందూ అడ్డా కారు కోసం [illegible] స్టేషన్లకు, ఇతర రాష్ట్రాల్లోని ప్రధాన కేంద్రాలకూ కూడా యీ దొంగతనం వార్త చేరవేయబడి నిఘా ఉంచబడుతున్నది

బందరు రేవులో బోటుపనివారల సమ్మె

బందరు, జూన్ 17

బందరు రేవులోని బోటుపనివారు యీ నెల 11వ తేదీ నుండి సమ్మె చేస్తున్నారు షిప్టింగు కంపెనీలు, కార్మిక ప్రతినిధులమధ్య ఇనుపకడ్డీల కొలత యూనిట్‌ను గురించి ఒప్పందం కుదరక ఆ వివాదం యీ సమ్మెకు దారితీసింది ఈ బోటు పనివారు సాధారణ పడవలలో బందరు వార్ఫ్ నుండి ఇనుపకడ్డీలనుపముద్రమధ్యంలో ఆగేటడలకు చేరవేస్తుంటారు

సాధ్యమైనంతగా దేశీయ వస్తువాడకం

ప్రణాళికల నిర్వహణ విదేశీమారకపు క్లిష్టతవల్ల దెబ్బతిననీయమని మంత్రి శ్రీ జె. వి.

హైదరాబాద్, జూన్ 17

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్తిచేయవలసి ఉన్న వివిధ ప్రాజెక్టులకు సంబంధించి ఆంధ్ర ప్రాంతానికై 113-45 లక్షలు, తెలంగాణ ప్రాంతానికై 31-5 లక్షలు విదేశీ మారకం అత్యవసరంగా ఉంది ఇక ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో కావలసిన విదేశ మారకం 156లక్షలు అని ఈవేళ ఇరిగేషన్ మంత్రి శ్రీ జె వి నరసింగరావుగారు తెలియ బరిచారు

విదేశీ మారకం పరిస్థితి చాలా క్లిష్టంగా ఉంది, కాని ఇందువల్ల ద్వితీయ ప్రణాళికలోని పథకాలు దెబ్బతినకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం వీలైన చర్యలు తీసుకొనున్నదనికూడా శ్రీ నరసింగరావు అన్నారు

విద్యుచ్ఛక్తిశాఖ దేశీయ వస్తువులనే వాడుతున్నదని శ్రీ జె వి తెలియ బరుస్తూ ఏదో పెద్ద పెద్ద పథకాలకు సంబంధించిన వ్యవహారాల్లో తప్ప మామూలు పనులన్నింటికీ దేశవాళీ వస్తువులనే ప్రభుత్వం వాడగలదన్నారు, ఇనుప స్తంభాలు వాడవలసి వచ్చిన చోట కొయ్య స్తంభాలు వాడబడుతాయి వీలున్నంతమట్టుకు మన దేశంలో తయారయ్యే సరుకే వినియోగించ బడుతుంది

సాధ్యమైనంత త్వరగా ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తిచేసి అధిక విస్తీర్ణాన్ని సేద్యయోగ్యం చేయాలనీ విద్యుచ్ఛక్తి ప్రణాళికలు నిర్వహించి రాష్ట్ర పారిశ్రామికీకరణకు తోడ్పడాలనీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావిస్తున్నదనీ శ్రీ జె వి వివరించారు

పంచదార ఉత్పత్తి

న్యూఢిల్లీ, జూన్ 17

గడచిన మే నెల 31 వ తేదీ వరకూ భారతదేశంలో 1957 లక్షల టన్నుల పంచదార ఉత్పత్తి చేయబడినదని, క్రిందటి సంవత్సరం మే 31 వరకూ 1776 లక్షల టన్నుల పంచదార ఉత్పత్తి చేయబడి 954 లక్షల టన్నులు విడుదల చేయబడినవనీ, 1957 మే 31 వ తేదీన పంచదార ఫ్యాక్టరీలలో 12,71 లక్షల టన్నుల పంచదార నిలవ వున్నదనీ కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వ శాఖకు చెందిన పంచదార, వనస్పతి శాఖ డైరెక్టరు కార్యాలయం ఒక పత్రికా ప్రకటన చేసింది

ఐదేళ్లలో దేవనూరు ప్రాజెక్టు పూర్తి

ప్రస్తుతం త్రాగునీటి సప్లయి అధికంచేసే విభాగం చేపట్టబడుతున్నది

హైదరాబాద్, జూన్ 17

బహుళార్థ సాధకమైన దేవనూరు ప్రాజెక్టు కూడా హైడ్రో ఎలక్ట్రిక్ పథకం దీనికి చెందిన ప్రథమ భాగం త్రాగేనీటికి సంబంధించినది తక్షణమే యిది చేపట్టబడుతున్నది దీనిద్వారా రోజుకు 16 మిలియన్ గ్యాలన్ల నీరు లభించగలదని యీవేళ ఇరిగేషన్ మంత్రి శ్రీ జె వి నరసింగరావు తెలియబరిచారు

దేవనూరు ప్రాజెక్టు ప్రాథమిక సర్వేపూర్తయింది ప్రాజెక్టు నిర్మాణం 5 సంవత్సరాల్లో పూర్తి కాగలదని మంత్రి అన్నారు ఈ ప్రాజెక్టు క్రింద ఆయకట్టును అభివృద్ధి చేయాలంటే మరో 5 సంవత్సరాలు పడుతుంది

మొత్తం దేవనూరు ప్రాజెక్టుకై 12కోట్లు ఖర్చవుతుంది కాని ఇప్పుడు చేపట్టబడే త్రాగునీటి పథకానికై మాత్రం 220 లక్షలు వ్యయం చేయడానికి ప్రభుత్వం తలపెట్టింది

దేవనూరు ప్రాజెక్టును, మంజీరా ప్రాజెక్టును, పూర్తి చేస్తే అదనంగా 45 మిలియన్ గ్యాలన్ల త్రాగునీరు లభిస్తుంది సెప్టెంబరు లేదా అక్టోబరు నెలల్లో అమల్లోకి వచ్చే మీరాలం చెరువు స్కీముద్వారా హైదరాబాద్ నగరానికి నీటి సప్లయి 60 లక్షల గ్యాలన్లనుండి 800 లక్షల గ్యాలన్లకు పెంచబడుతుందనికూడా మంత్రి శ్రీ జె వి అన్నారు

ఇక తుంగభద్ర హైలెవల్ కాలువ క్రింద కేంటాయింపబడిన 45 లక్షల్లో యీయేడాది ఇప్పటికి 16 98 లక్షలు ఖర్చుపెట్టినట్లు శ్రీ జె వి వివరించారు

కృష్ణా జిల్లాలో 46 వేల ఎకరాలకు, గుంటూరు జిల్లాలో 71 వేల ఎకరాలకు అదనంగా నీటి సప్లయి కావించగల కృష్ణా బరాజ్ స్కీము నిర్మాణం 1958 జూన్‌కు పూర్తి కాగలదని ఆయన అన్నారు ఈ స్కీం ఖర్చు 284 లక్షలు

మంత్రి శ్రీ జె వి నరసింగరావు యీ నెల 19 వ తేదీన సూర్యాపేట తాలూకా నకిరెక్కల్లుకు 9 మైళ్ల దూరాన మూసీ ప్రాజెక్టు కాలువలో నీటిని వదిలే ఉత్సవానికి హాజరవుతున్నారు

జంటనగరాల్లో 2 వేల మంది ఫ్లూ పీడితులు

రోజు రోజుకూ వ్యాధి వ్యాపిస్తున్నదిగాని ఉద్ధృత పరిస్థితి మాత్రం లేదు

హైదరాబాదు, జూన్ 17

ఉభయ నగరాల్లోనూ ఇన్‌ఫ్లుయెంజా వ్యాధితో బాధపడుతున్న వారిసంఖ్య దాదాపు రెండువేల వరకూ ఉన్నదని అనధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది, వ్యాధి అనుదినం వ్యాపిస్తున్నప్పటికీ ఉద్ధృతపరిస్థితి లేకపోవడం కొంత మెరుగ్గావున్నది

ఏమాత్రం శారీరక అనారోగ్యమయినప్పటికీ కొద్దిపాటి జలుబుతో బాధపడుతున్నట్లయితే ఇటు రోగి, అటు డాక్టరూకూడా ఫ్లూ' అని అనుమానిస్తుండడం కూడా పరిపాటి అయినందువలనూ సరైన ఫ్లూ వ్యాధి లక్షణాలను గమనించగల అనుభవమున్న డాక్టర్లు కొరతగా ఉన్నందుననూ నగరంలో ఫ్లూవ్యాధి వ్యాప్తికి సంబంధించిన భయ సందేహాలు వ్యాధికన్న వేగంగా వ్యాపిస్తున్నాయి మొత్తంమీద జంటనగరాల్లోని అనేక ఇండస్ట్రీలోనూ, అనేక కార్యాలయాలలోని ఉద్యోగుల్లోనూ జ్వరపీడితులు చాలామంది కనిపిసున్నారు ఈ జ్వరం సాధారణ జ్వరమో శీతజ్వరమో సాని ఫ్లూ వాతావరణంలో జంటనగరాలు వ్యాధి వ్యాప్తి ప్రచారాలకు ఎంతగానో లోనవుతున్నమాటమాత్రం వాస్తవం

కార్పొరేషన్ అధికారుల అంచనాల ప్రకారం చూస్తే మే 23 నుండి యీ నాటివరకూ నగరంలోని వివిధ ఆసుపత్రులలో చేర్చబడిన ఫ్లూ రోగుల సంఖ్య 549 గత 24 గంటలలోనే కొత్తగా 139 కేసులు ఆసుపత్రుల్లో చేర్చబడ్డాయి

ఇండ్లను క్రిమి సంహార కౌషధాలతో శుభ్రపరచుకోవాలనీ ప్రతిపాయింతీమూ సాంబ్రాణి ధూపం వెయ్యడం ఉపయోగకారిఅనీ సూచించబడుతున్నది వ్యాధివ్యాప్తి నిరోధానికి వీలైన చర్యలన్నీ గైకొంటూ ఫలహార శాలలన్నింటిపైనా తీవ్రమైన పరిశీలన ఏర్పాటైనట్లు తెలుస్తున్నది

ఫ్లూ వ్యాధి నిరోధానికి తీసుకుంటున్న చర్యలను గురించి వివరించేందుకు మెడికల్ సర్వీసెస్ డైరెక్టరు నేపాల్ విలేఖరుల గోష్ఠి ఏర్పాటు చేశారు ఉస్మానియా మెడికల్ కాలేజి ప్రొఫెసర్ డా॥ హమీదలీబేగ్ ఆజంపురాలోని బాజా మంజిల్‌లో రేపు సాయంత్రం 7- 30 గంటలకు ఫ్లూను గురించి ఉపన్యాసం యిస్తున్నారు కోడూరులో జూన్ 24న జరుగవలసిన రాష్ట్ర సోషలిస్టుపార్టీ సభ ఫ్లూ వ్యాధి దృష్ట్యాను, రైల్వే ప్రయాణపు నిర్బంధాల దృష్ట్యాను రద్దుచేయబడింది అలాగే 23-24 తేదీల్లో జరిగే గోవధ నిరోధ సమావేశం కూడా వాయిదా పడింది

నగరంలో సాధ్యమయినంతగా రద్దీ తగ్గించేందుకుగాను సెలవులలో స్వస్థలాలకు వెళ్ళిన విద్యార్థుల ఆగమనాన్ని మరికొంత కాలం ఆపుచేస్తూ విద్యా సంస్థల ప్రారంభం తేదీ జులై 1వరకూ పొడిగింప బడాలని సూచింప బడుతున్నది.

సిలోన్ ప్రధాని లండన్ వెళ్లడట

తనకు బదులుగా న్యాయమంత్రిని పంపిస్తున్నాడు

కొలంబో, జూన్ 17

సిలోన్ ప్రధాని ఫాల్మన్ బండారు నాయకే లండన్‌లో జరిగే కామన్ వెల్త్ ప్రధాన మంత్రుల సమావేశానికి తాను స్వయంగా హాజరు కావడం లేదని నేడిక్కడ ప్రకటించాడు

సిలోన్‌లో ప్రస్తుత పరిస్థితి దృష్ట్యా ఆయన స్వదేశంలో ఉండడం అత్యవసరంగా ఉన్నదని ఆయన అన్నాడు, బండారు నాయకేకు బదులుగా సిలోన్ న్యాయమంత్రి ఎం ఎం డబ్ల్యు హెచ్ డిసిల్వా కామన్వెల్తు ప్రధానుల సమావేశానికి హాజరవుతాడు

ప్రాజెక్టుల పూర్తి సర్వే

రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వు చేసిందని శ్రీ జె. వి. నరసింగరావు వివరణ: కడం, మూసీ ప్రాజెక్టుల పనిలో తొందరింపు

హైదరాబాద్, జూన్ 17

గోదావరి నదిపై బహుళార్థ సాధకమైన ఇచ్ఛంపల్లి ప్రాజెక్టు కోసం వివరణాత్మకమైన సర్వే జరిపించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసినట్లు నేడు ఇరిగేషన్ మంత్రి శ్రీ జె వి నరసింగరావుగారు తెలియ బరిచారు

ఈ ఇచ్ఛంపల్లి ప్రాజెక్టుకోసం 45 కోట్లు ఖర్చవుతుంది 25 కోట్లు డాం కొరకు 20 కోట్లు విద్యుచ్ఛక్తి నిర్మాణంకోసం యీ ఖర్చులో విభాగం జరుపబడింది

ఇచ్ఛంపల్లి ప్రాజెక్టుకు సంబంధించి నిర్మింపబడే ఇజర్వాయర్ 555 చదరపుమైళ్ళ వైశాల్యం కలదిగా తయారై ప్రపంచంలో రెండవ పెద్ద రిజర్వాయర్ అవుతుంది ఇంతేకాదు మన దేశంలో యీ రిజర్వాయర్‌ను మించిన పెద్ద రిజర్వాయర్ ఎక్కడా ఉండదుకూడా రిజర్వాయర్ కట్ట పొడుగు 6180 అడుగులు, ఎత్తు 175 అడుగులు

గోదావరి నదిమీద పోచంపాడ వద్దకూడా డాం నిర్మాణం తలపెట్టబడినట్లు నేడు మంత్రి శ్రీ జె వి తెలియ జేశారు [illegible] దినికికూడా సర్వేపాగుతుంది ద్వితీయ ప్రణాళిక ఆఖరు భాగంలో [illegible] పథకాల్లో పోచంపాడు ప్రాజెక్టును కూడా చేర్చాలని రాష్ట్రప్లానింగ్ కమిషన్‌ను తీవ్రంగా కోరించగలదని శ్రీ నరసింగరావు తెలిపారు ఈ ప్రాజెక్టువల్ల వరంగల్, కరీంనగర్ జిల్లాలకు [illegible] ఉంటుంది

ఇక మధ్యతరగతి ప్రాజెక్టులు కడం, మూసీ ప్రాజెక్టులు [illegible] స్తున్నాయని ఆయన అన్నారు. [illegible] వరిపై 441 లక్షలతో కడుతున్న [illegible] ప్రాజెక్టు ద్వారా 67 వేల ఎకరాలు 119 లక్షలతో కడుతున్న [illegible] ప్రాజెక్టు ద్వారా 42 వేల [illegible] సాగవుతుంది ఏప్రిల్ లో [illegible] ప్రాజెక్టు పని పూర్తి [illegible] వేగిరించబడుతున్నట్లు మంత్రి తెలిపారు [illegible] కంట్రాక్టర్ల అసామర్థ్యం వల్ల నిర్మాణంలో కొంత జాప్యం ఏర్పడుతున్నట్లు [illegible] ప్రస్తావించారు ఈ [illegible] స్యాన్ని భర్తీ చేయడానికి కొంత [illegible] రాష్ట్ర ఇరిగేషన్ శాఖ నిర్వహించబూనుకున్నదట

ఈ డాం నిర్మాణంతోపాటు [illegible] వలు, భూమి తయ్యారీకూడా సాగుతున్నది నేడం ప్రాజెక్టుక్రింద యీవరకే 7 వేల ఎకరాలు సాగుకువచ్చింది ఈ యేడాదిలో మరో 19 వేల ఎకరాలు [illegible] నాటికి మిగిలిన 40 వేల ఎకరాలు సాగుకు తేబడుతాయి

మృత్యుధూళికి భయపడే బలహీనత

శాస్త్రీయ కారణాలనుగూర్చి బడుగు రాజ్యాల తరపున ప్రధానినెహ్రూ తెలివిడి

కోపెన్‌హేగన్, జూన్ 17

ప్రపంచంలోని బడుగు రాజ్యాలు యీనాడు అభివృద్ధి పొందిన రాజ్యాలను చూసిగాని అమెరికను చూసిగాని భయపడేకన్న అణ్వస్త్ర ప్రయోగాలవల్ల తమ నెత్తినపడే మృత్యు ధూళికి ఎక్కువ భయపడాల్సి వస్తుందని నేడిక్కడ విలేఖరుల గోష్ఠిలో భారత ప్రధాని నెహ్రూ ఉద్ఘాటించారు

మృత్యుధూళి ఫలితాలనునిరోధించగలంత బలవంతులు బడుగు రాజ్యాల్లో ఉండరు కనుకనే వారు దానికి అంతగా భయపడాల్సి వస్తుందని నెహ్రూ పేర్కొన్నారు బడుగు రాజ్యాల ప్రజల్లో కాల్షియం ఎక్కువగా లేదు కాల్షియం ఉన్నవారే మృత్యుధూళిలో ఉండే స్ట్రాంటియం- 90 ని భరించగలుగుతారు

అమెరికాలోను యూరోపు దేశాల్లోనూ ప్రజలు ఎక్కువగా పాలు వాడుతారు అందువల్ల ఏర్పడే బలముతో వారు మృత్యుధూళి ఫలితాన్ని ఎదిరించగలరని నెహ్రూ అన్నారు స్ట్రాంటియం- 90 ని పాలశక్తి కొంతవరకు నిర్వీర్యం చెయ్యగలదట ఇండియాలో ఇష్టంలేక కాదు గానితగినంత పొందడానికి లభించక పాలు తక్కువవాడే ప్రజలున్నారు కనుక వారిపై అణ్వస్త్ర ప్రయోగ ఫలితాలు తప్పక ప్రతిఫలిస్తాయని నెహ్రూ తెలిపారు ఇది భౌతికబలం విషయమే గాని భౌగోళిక దూర సామీప్యాల విషయం కాదనికూడా నెహ్రూ అన్నారు

స్ట్రాంటియం 90 విశేషాన్ని తెలియజేస్తూ ప్రధాని నెహ్రూ ముఖ్యంగా ఆకుకూరలూ కాయగూరలే తమ భోజన పదార్థాల్లోవాడే అలవాటున్న చోట్ల స్ట్రాంటియం తన ఫలితాన్ని ఎక్కువ ఆభోజన పదార్థాల మీద చేర్చగలుగుతుందని అన్నారు

ఇందువల్లనే ఇండియా అణ్వస్త్రాల ప్రయోగాలపట్ల చాలా ఆందోళన వ్యక్తం చేస్తున్నది మా పార్లమెంటు ఉభయ సభలూ అణ్వస్త్ర నిషేధాన్ని కోరుతూ తీర్మానించాయి అని నెహ్రూ తెలిపారు

నేడు ప్రధాని నెహ్రూ డేనిష్ ప్రధానితో చాలాసేపు చర్చలు జరిపారు,

హెల్సింకీలో ఏర్పాట్లు

డెన్మార్క్ పర్యటన ముగించుకొని ప్రధాని నెహ్రూ రేపు ఉదయం ఫిన్లండు రాజధానీ నగరం హెల్సింకీ చేరుతారు ప్రపంచ రాజకీయాల్లో సమాకర్షణీయమైన ప్రధాని వ్యక్తిగా ప్రధాని నెహ్రూను నుతిస్తూ హెల్సింకీ పత్రికలు నేడు స్వాగత సంపినుకల ప్రచురించాయి

జర్నలిస్టుల వేజ్ బోర్డు నిర్ణయాల అమలు

తాత్కాలికంగా వాయిదావేస్తూ సుప్రీంకోర్టు ఉత్తర్వు

న్యూఢిల్లీ జూన్ 17

ఎక్స్‌ప్రెస్ న్యూస్ పేపర్సు [ప్రైవేట్] లిమిటెడ్ వారు మరియు రామనాథ్ గోయెంకా పెట్టుకొన్న పిటిషన్‌పై 1957 అగస్టు 26 వ తేదీన విచారణ జరుపబడేవరకు వర్కింగ్ జర్నలిస్టుల వేజ్ బోర్డు నిర్ణయాల అమలును ఆపుచేస్తూ సుప్రీం కోర్టు వోకేషన్ జడ్జి జస్టిస్ ఇమామ్ ఉత్తర్వు చేశారు

పత్రికా రచయిత వేతన యకబోర్డు నిర్ణయాలు 1957 మే తేదీ భారత ప్రభుత్వ గజెట్లో [illegible] టింపబడిన విషయం పాఠకులకు తమే ఈ బోర్డు నిర్ణయాన్ని ప్రకటించి మరియు 14 ప్రధాన మిక హక్కులకు [illegible] ఉన్నాయనీ పిటిషనర్లు పేర్కొంటూ పిటిషనుపై [illegible]

ACCURATE DISPLACEMENT GANESH

ఆంధ్ర ప్రదేశ్ లోని ఏజన్సీ ప్రాంతాలు

ఆరోగ్య స్కీములు

హైద్రాబాదు, జూన్ 17

శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, ఆదిలాబాదు జిల్లాలలోని ఏజన్సీ ప్రాంతాలకై సమగ్రమయిన ఆరోగ్య స్కీములు సిద్ధంచేయబడుతున్నాయి. ఇవి మలేరియా నిర్మూలం, క్షయనూతి శిశునంక్షేమం, శుంచి నీటి సరఫరా, పరిసరాల పరిశుభ్రత పరిపోషణ, పోషక పదార్థముల లోపంవల్లకలిగే వ్యాధుల నివారణకు చెందినవి-

టోకు ధరల సూచికా సంఖ్య

న్యూఢిల్లీ, జూన్ 17

భారతదేశంలో 1957 జూన్ 1వ తేదీతో అంతమైన వారంలో టోకు ధరల సూచికాసంఖ్య అంతకుపూర్వ వారపు సూచికా సంఖ్య (438.0) కంటే సూటికి 0.5 వంతులు పెరిగి 440.0 పాయింట్లు అయిందని భారత ప్రభుత్వ ఆర్థిక సలహాదారు కార్యాలయం నేడొక అధికార ప్రకటన చేసింది.

సమీక్షాకాలంలో ఆహార పదార్థాల ధరల సూచికాసంఖ్య సూటికి 1 వంతూ, పారిశ్రామిక ముడిపదార్థాల ధరల సూచికాసంఖ్య సూటికి 0.4 వంతులూ, పాక్షికోత్పత్తులధరల సూచికా సంఖ్య సూటికి 0.2 వంతులూ చొప్పున పెరిగాయి.

లైఫ్ ఇన్స్యూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

ప్రకటన

3 లక్షలు రు 50/- నుండి 100 వరకు అలవెన్సు పైపూర్తి టైమ్ పనిచేయు పజంట్లకొఱకు మెట్రిక్యులేషను యోగ్యతగలిగి, 18 నుండి 30 సం॥ల వయస్సులోపు అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి

దరఖాస్తులు

డివిజనల్ మేనేజర్

ఇన్స్యూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

బషీర్ బాగ్ రోడ్,

హైద్రాబాదు-(ద)

స్వాచ్

/- మాత్రమే.



...ల్స్ లో 5 వం... గొలుసులో వజ్ర స్వస్తికుడు ఇస్తబాబ్. రు. 1-40 అక్షర సుమల దమ్మ వాతన ఈ స్కీములు కోసుకి వ్యాపారాభివృద్ధి!

...ed Commercial Agencies (P H) Faridabad(PB



సంతోషప్రదమైన వార్త

...యమ్. వారి ... పేరి ... మూరి, కేఖర్, ... - హైద్రాబాద్.

2 వ వారము.

...రంబాజ్. ...కరీంనగర్. ...స్ రిలీజ్.

హేవళంబి నం॥ జ్యేష్ఠ బ॥ షష్ఠి రా 12-25 శేషపూర్తి
ప 1-41 మొ॥ 3.29 వరకు
1957 జూన్ 18 మంగళవారం
కాలివాహనశకం తేదీ: (28.3.1879)

చావలేరు, చంపలేరు

పురాణములందు స్వర్గమును చాలా బాగా వర్ణించారు. ఘన కమ్యూనిస్టు మిత్రులు సైతం తామూహించే స్వర్గరచనలో ప్రభుత్వమే వుండదనీ, ఇంకా యేమేమో మంచి మంచి సంగతులన్నీ వున్నట్లు వర్ణిస్తారు. కాని ఆ స్వర్గానికి సోపానములు యెక్కడున్నవి అని అడిగితే, పౌరాణికులు మరణానంతరం అనగా చచ్చిన తదుపరి అవి లభ్యం కాగలవని అంటారు. కమ్యూనిస్టులు చంపిన తదుపరి అవి లభ్యంకాగల పని అంటారు లోకులు చావలేరు చంపలేరు అందువల్ల ఆ మార్గాలను వదలి నూత్న మార్గాన్ని వారు స్వీకరించ డానికి సిద్ధమైవారు. ఆ మార్గమే గ్రామదాన మార్గము

—వినోబా.

గోలకొండ పత్రిక

పోస్ట్. నెం. 3280

1957 జూన్ 18

మంగళవారము

ఉపాధ్యాయుల వేతనాలు

ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల వేతనాలను గూర్చి యీ మధ్య ఆంధ్ర ప్రదేశ్ విద్యామంత్రి చేసిన ప్రకటన ఆశాభంగకరముగా నున్నది. ఈ వేతనాల హెచ్చింపువలన ప్రభుత్వమునకు జరుగు అధిక వ్యయము పూర్తిగా కేంద్ర ప్రభుత్వము భరించినచేతప్ప, వేతనాల హెచ్చింపు సాధ్యము కాదని విద్యామంత్రిగారు తమ ప్రకటనలో వెల్లడిచేసియున్నారు ఈ ప్రకటనను గమనించినప్పుడు సత్వర భవిష్యత్తులో ఉపాధ్యాయుల వేతనాలను యెక్కువ బేయు అవకాశములేదని వెల్లడియగుచున్నది ఇందువలన ఉపాధ్యాయ వర్గాలలో అసంతృప్తి వ్యాపించుచున్నది.

ప్రస్తుతము ఆంధ్ర ప్రదేశ్‌లో విశేషించి ఆంధ్ర జిల్లాలలో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల వేతనాలు చాల తక్కువగా నున్నవి చపరాసీలు మరియు కార్మికుల వేతనాలు యీ ఉపాధ్యాయుల వేతనాలకన్న మేలుగా నున్నవి. ఇది నిజముగా చాల అన్యాయము భావితరముల శిక్షణకు బాధ్యతవహించు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులమీద గురుతర కర్తవ్యభారము కలదు ఈ కర్తవ్యమును వారు సక్రమముగా నిర్వహించవలెనన్నచో వారి ఆర్థిక పరిస్థితి కొంత బాగుపడవలసి యున్నది. ప్రస్తుతపు వేతనాలతో వారు తమ పనిని సంతృప్తికరముగా నిర్వహించుట సాధ్యము కాజాలదు ఉపాధ్యాయుల వేతనాల హెచ్చింపు సమస్య చాలకాలమునుండి పరిశీలనలో నున్నది ఈ విషయమై యిప్పటివరకే కొంత చర్య దీసికొనవలసి యుండెను కాని యే కారణము వలననో అట్లు జరుగలేదు. ఇప్పటికే ఆలస్యము చేయబడిన యీ సమస్య పరిష్కారము తొందరగా జరిగి ప్రస్తుతము ఉపాధ్యాయుల వేతనాలలో అవసరమైన హెచ్చింపు జరుగగలదని ఆశించుచున్నాము. స్వతంత్రము వచ్చిన తరువాత ప్రాథమికోపాధ్యాయులకు తగిన సహాయము జరుగలేదని చెప్పవలసియున్నది

ఈ సందర్భమున గమనించవలసిన సంగతి మరియొకటి కలదు తెలంగాణ జిల్లాలలో ప్రాథమిక ఉపాధ్యాయుల వేతనాలు పూర్వపు హైద్రాబాదు రాష్ట్రస్కేలుప్రకారము యీయబడుచున్నవి ఈ వేతనాలు ఆంధ్ర ప్రాంత వేతనాలతో పోల్చినప్పుడు కొంత మెరుగుగానే యున్నవని చెప్పవలెను ఇక ముందు నియమింపబడు ఉపాధ్యాయులకుగూడ కనీసము తెలంగాణ ప్రాంతమువరకైనను పూర్వపు హైద్రాబాదు వేతనాలు యిచ్చుట అవసరము కాని ఉపాధ్యాయుల వేతనాలు రాష్ట్రములోని అన్నిప్రాంతాలలో ఒకతీరుగా నుండవలెనను ఉద్దేశముతో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయుల వేతనాలను ఆంధ్ర ప్రాంత ఉపాధ్యాయుల వేతనాల స్థాయికి తగ్గించుట సమంజసము కాజాలదు ఆంధ్ర ప్రాంత ఉపాధ్యాయుల వేతనాలు హెచ్చించవలెను గాని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయుల వేతనాలు తగ్గించుట సరియైన పద్ధతి కాదని మేము ప్రభుత్వమునకు విజ్ఞప్తి జేయుచున్నాము

ప్రాథమికోపాధ్యాయుల వేతనాలు హెచ్చించుటకు జరుగు ఖర్చులో కేంద్ర ప్రభుత్వము తాను సగము భరించగలనని వాగ్దానముచేయుట సంతోషకరమైన సంగతి. పూర్తిగా కేంద్ర ప్రభుత్వముభరించుట సాధ్యము కాజాలదు అందులో చాల చిక్కులు గలవు. కేంద్ర ప్రభుత్వము భరించుటకు వాగ్దానము చేసిన సగము సహాయముతో రాష్ట్ర ప్రభుత్వము ముందంజ వేసి, ప్రాథమిక ఉపాధ్యాయుల వేతనాలను తగినరీతిని యెక్కువ జేయగలదని ఆశించుచున్నాము. తమకుగల ఆర్థికపు చిక్కులు కారణముగా రాష్ట్ర ప్రభుత్వము యీ సమస్యను చాల కాలము వాయిదావేయుట సమంజసము కాజాలదు

నవతి గ్రంథాలయ వార్షికోత్సవం

హైద్రాబాదు, జూన్ 17

నహూర్‌నగర్ నవతి గ్రంథాలయ నవమ వార్షికోత్సవం ప్రాథమిక పాఠశాల ఆవరణలో విజయవంతముగా జరిగినది గ్రంథాలయ సమావేశమునకు శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రిగారు, శ్రీ ఆచార్య రఘునాథ చక్రవర్తిగారు, డా॥ బి రామరాజు గారు ఆహ్వానింపబడిరి గ్రంథాలయ అధ్యక్షుడు శ్రీ ఎన్-వి రాములుగారు కప్పగంతుల లక్ష్మణ శాస్త్రి గారిని సమావేశ అధ్యక్షులుగా ఉండుటకు కోరిరి వీరి అధ్యక్షతన గ్రంథాలయ గౌరవ కార్యదర్శి శ్రీ జి- శ్రీశైలం గౌడ్ గారు నవమ వార్షికోత్సవ నివేదిక సమర్పించిరి- గ్రంథాలయ సహాయ కార్యదర్శి శ్రీ టి వీరేశలింగం గౌడ్ గారు, శ్రీ మాడపాటి హనుమంతరావు, శ్రీ దేవులపల్లి రామానుజరావు గారల నుండి వచ్చిన సందేశములను చదివిరి- శ్రీ ఆచార్య రఘునాథ చక్రవర్తి గారు, డా॥ బి రామరాజు గారు మరియు పురప్రముఖులయిన శ్రీ తేరాల జగదీశ్వర గుప్త గారు ఉపన్యసించిరి- వీరు తమ ఉపన్యాసములలో గ్రంథాలయమునకు సంబంధించిన వారి అనుభవ సమూహారములను, ఆదర్శములను ఉపదేశించగా గ్రంథాలయము పట్ల యువకులు చూపుతున్న ఉత్సాహమును కొనియాడిరి. గౌరవ కార్యదర్శి అభినందనములతో సభ జయవంతముగా ముగింపబడింది

కెయిరోలోని జోర్డాన్ దౌత్య కార్యాలయం

అమ్మాన్, జూన్ 17

కెయిరోలోని జోర్డాన్ దౌత్య కార్యాలయాన్ని మూసివేయుటకు జోర్డాన్ మంత్రిమండలి నిర్ణయించినది.

వెనుకబడిన తరగతుల అభివృద్ధికి కృషి

ప్రభుత్వం ఇప్పుడు తీసుకొనే చర్యలు చాలవని

శ్రీ బొజ్జం నరసింహులు

హైద్రాబాద్, జూన్ 17

హైద్రాబాద్ వెనుకబడిన తరగతుల మహాసభ అధ్యక్షులు బొజ్జం నరసింహులు ఈ దిగువ పత్రికా ప్రకటన చేస్తున్నారు

వెనుకబడిన తరగతుల వారికి సీట్లు రిజర్వేషన్‌ను గూర్చి పబ్లిక్ సర్వీసు కమిషన్‌కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన ఆదేశానికి నేను అభినందనల తెలుపుచున్నాను. ఇందుకై నేను గత ఆరునంవత్సరాల నుండి కృషి చేయుచుంటిని యిదే సూత్రాన్ని నబార్డినేట్ ఉద్యోగులకు ప్రమోషన్‌లు ఇవ్వడంలోనే గాక హైయర్ గ్రేడర్‌లోని నబార్డినేట్ ఉద్యోగులకు మరియు హైయర్ గ్రేడర్‌లోని వారికి అమలు పరచడం జరుగుచుండగలదని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాను

వెనుకబడిన తరగతుల వారి పరిస్థితులు అభివృద్ధిపరచుటకు ఈ రిజర్వేషన్ ఒక్కటే చాలదు ప్రభుత్వము వారి ఆర్థిక, సాంఘిక పరిస్థితులు అభివృద్ధిపరచుటకు నిర్మాణాత్మక చర్యలను గైకొనాలని ప్రార్థన

ప్రజారోగ్య పరిశోధనాలయాలు

పశ్చిమ బెంగాల్‌లో

కొత్తఢిల్లీ, జూన్ 17

ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో ప్రజారోగ్య రంగంలో పరిశోధనలు సాగించే నిమిత్తం కలకత్తా నగరంలో ప్రధాన పరిశోధనాలయాన్నీ పశ్చిమ బెంగాల్‌లోని వివిధ జిల్లాలలో మొత్తం 14 ప్రాంతీయ పరిశోధనాలయాలనూ నెలకొల్పే పథకాన్ని భారత ప్రభుత్వం ఆమోదించింది ఈ పథకాన్ని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం రూపొందించింది.

సమాజ వికాస కార్యక్రమ ఉద్యోగుల

శిక్షణ సౌకర్యాల విస్తరణ

న్యూఢిల్లీ, జూన్ 15

నిలోఖేరి, హైదరాబాద్ రాంచి లలోనున్న మూడు "సమాజ వికాస కార్యక్రమం" ఉద్యోగుల శిక్షణా కేంద్రాలలో శిక్షణలు పుచ్చుకున్న వారి సంఖ్య కేంద్రానికి ముప్పై నుండి యాభైదాకా పెంచబడింది త్వరలో మరియొక కేంద్రాన్ని నెలకొల్పుతారు ప్రతి కేంద్రంలోనూ విడాదికి అయిదు తరగతులు వుంటాయి శిక్షణలు సాధారణంగా రాష్ట్ర సంస్థలలోనుండి తీసుకోబడ్డవారే-

సమాజాభివృద్ధి కార్యక్రమ ప్రధాన సూత్రాల గురించి, సమాజాభివృద్ధి కేంద్రాల అధికారుల లోనూ, గ్రామ కేంద్రాలలోనూ పనిచేయవలసిన పద్ధతుల గురించీ వీరికి ఎరిమిది వారాల పాటు పునశ్చేతన చేస్తారు-

ప్రస్తుతం దేశం అంతటా పని చేస్తున్న కేంద్రాలు 1814 వాటికి సంబంధించిన అధికారులు 1456 ఈ అధికారుల సంఖ్య కొంత కొరతగా వుంది

కొత్త కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు కావలసిన అధికారులు కూడా ఎక్కువ అవుతారు అందుకని ఇకముందు ఇంకా ఎక్కువ మందికి శిక్షణ ఇస్తారు.

దేశీయ వైద్య విధానాలలో పరిశోధనలు

న్యూఢిల్లీ, జూన్ 17

దేశీయ వైద్య విధానాలలో పరిశోధనలు సాగిస్తున్న వివిధ సంస్థలకు భారతప్రభుత్వం 1957-58 వ సంవత్సరానికి నాలుగున్నర లక్షలరూపాయల మొత్తాన్ని గ్రాంటుగా మంజూరు చేసింది

భారతీయ విద్యార్థులకు ఉన్నత శిక్షణ

వియన్నా వైద్య విజ్ఞాన పరిషత్తు సమ్మతి

న్యూఢిల్లీ, జూన్ 17

భారతీయ వైద్య పట్టభద్రులను ఉన్నత శిక్షణార్థం తమ విశ్వవిద్యాలయాలలో పరిమితంగా పంపుకొనేదానికి వియన్నా వైద్య విజ్ఞాన పరిషత్తు సమ్మతించింది

శిక్షణ యీ క్రింది శాస్త్రాలలో ఉంటుంది

ఆస్తమాలజీ, పేథాలజీ, ఫార్మకాలజీ సర్జరీ, జైనకాలజీ, ఇంటర్నల్ మెడిసిన్, చెవి, ముక్కు, గొంతు వైద్యం, దంతవైద్యం, యితర విషయాలు.

ఈ శిక్షణ పొందడానికి వియన్నాలో ఒకటినుంచి రెండేళ్ళ దాకా ఉండవలసి వస్తుంది నెలకు ఖర్చు ఇంచుమించు 25 నుంచి 30 పౌనుల దాకా ఉంటుంది తరగతులు 1957 అక్టోబరులో ప్రారంభిస్తారు

డిప్లొమా తరగతులకు ఏడాది పాటూ, డిగ్రీ తరగతులకు రెండేళ్ళ పాటూ శిక్షణ ఉంటుంది. అలా పరిశీలన అర్హతలుగల భారతీయ వైద్యులు పదినెలల కాలం ఉండే డిప్లొమా తరగతిలో చేరవచ్చు. దీనికి నెలకు జీతం 1,000 ఆస్ట్రేలియన్ షిల్లింగులు. ఫ్రెంచ్-బి-బి.ఎస్- పట్టభద్రులూ, దానికి సమాంతరమైన అలోపతిక్ డిగ్రీలు ఉన్నవారే ఈ డిగ్రీ తరగతికి అర్హులు

ఇవికాక ఈ విశ్వ విద్యాలయం ఈక్రింది శస్త్ర చికిత్సలలో కూడా స్వల్పకాల తరగతులు యేర్పాటు చేస్తుంది

ఎనస్తటిక్స్, కాస్మెటిక్ యూలజీ, డెర్మటాలజీ, పెడియాలజీ హైజిన్, స్పెషలైజ్‌డ్ మెడిసిన్, న్యూరోలజీ, సైకియాట్రీ, అబ్స్టెట్రిక్స్, జైనకాలజీ, అస్తమాలజీ, లారింగోలజీ, ఆటాలజీ, ఆర్ తో పెడిక్ సర్జరీ, క్లినికల్ పేథోలజీ, పేడియాట్రిక్స్, రేడియోలజీ, స్పెషలైజ్‌డ్ సర్జరీ, క్షయవ్యాధులు.

పరిషత్తు యోగ్యతాపత్రం పొందడానికి శిక్షణ ఒక నెల లేక 100 గంటలలో లేక రెండూ కలిసినంత కాలంపాటు ఉంటుంది. విశ్వవిద్యాలయం 'జిగ్నెన్' పొందడానికి తక్కువ తరగతుల కాలం, ఈ పద్ధతిన మూడు నెలలు లేక మూడు వందల గంటలు ఉంటుంది ఈ తరగతులలో అలోపతిక్ అర్హతలుగల దేశీయవైద్యులు చేరవచ్చు జీతం నెలకు 50 డాలర్లు

జర్మన్ భాష తెలిసి ఉండటం అవసరంకాదు గాని, వచ్చి ఉంటే చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

ఈ వియన్నా పరిషత్తు డిప్లొమాలు భారత ప్రభుత్వం గుర్తించకపోయినా అనుభవం గడించుకోవడానికి యీ శిక్షణ బాగా సహకరిస్తుంది

వియన్నా వైద్య పరిషత్తు ఇస్తూన్న యీ సౌకర్యాలను వినియోగపరచుకోదలిచిన అలోపతిక్ అర్హతలుగల అభ్యర్థులు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్తు సర్వీసెస్, గవర్నమెంటు ఆఫ్ ఇండియా, న్యూఢిల్లీకి దరఖాస్తు పెట్టుకోవచ్చును అని అధికారికార్యాలయం వారు దరఖాస్తుపత్రాలకోసం ఆ శాఖవారికి వ్రాసి తెప్పించుకోవచ్చును

కంపెనీల వాటా దార్ల రిజిస్టర్ల నిర్వహణ

న్యూఢిల్లీ, జూన్ 17

కొన్ని కంపెనీలు తమ వాటాదార్ల రిజిస్టర్లలో ధర్మసంస్థలు ధర్మకర్తలుగా పేర్కొనబడిన వారిని సభ్యులుగా పరిగణిస్తున్నట్లు భారత ప్రభుత్వం దృష్టికి తీసుకురాబడినదని భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వశాఖ నేడొక పత్రికా ప్రకటన చేసింది

ఆ ప్రకటనలో యింకా యిలా వున్నది - 1956 సంవత్సరపు కంపెనీల శాసనంలోని నిబంధనల మేరకు కంపెనీలలో ఒక ధర్మసంస్థకు గల వాటాలు ధర్మకర్తల పేర్లమీదుగా వుండవచ్చునని అయితే అవి సంస్థలయితే, 1860వ సంవత్సరపు సొసైటీల రిజిస్ట్రేషను శాసనం మేరకు రిజిస్టరు కావాలనీ, అట్టి సంస్థలు ధర్మసంస్థలవి వివరణ చేర్చనవసరం లేదనీ, రిజిస్టరు కాబడిన సంస్థకాని పక్షంలో ఆ సంస్థపేర వాటాలు వుండడానికి వీలులేదనీ, కంపెనీలు పైవిధంగా నవరించుకోవాలని ప్రభుత్వం కోరుతున్నది-"

కేరళలో కమ్యూనిస్టు

ప్రభుత్వం అండదండలతో ప్రజల వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణ

హైదరాబాదు, జూన్ 17

ప్రభుత్వపు మద్దతుతో కమ్యూనిస్టులు కేరళ రాష్ట్రంలో అప్రజాస్వామిక మూ శ్రామిక అన సంక్షేమ భంగకరమయిన చర్యలు జరుపుచున్నట్లుల సోషలిస్టుపార్టీ కేంద్ర కార్యాలయానికి సమాచారాలు అందుతున్నవి-

సోషలిస్టుపార్టీ కేంద్ర కార్యాలయం నుండి విడుదల చేయబడిన ఒక ప్రకటన ఇలా తెలుపుచున్నది - ఈమధ్య కొట్టాయంలో - సోషలిస్టుల ప్రాబల్యంగల హోటలు పనివారల రిజిస్టర్డు యూనియన్ బలంగా కమ్యూనిస్టులు దీనికి పోటీగా మరో యూనియన్‌ను స్థాపించారు సోషలిస్టు యూనియన్ కార్యకర్తలు కొందరిని కమ్యూనిస్టులు కొట్టారు గూడ ఒక రేటి శాలముందు పని వారలు పికెటింగు చేస్తుండగా వారు ఆవలికి నెట్టివేయబడినారు- కమ్యూనిస్టుపార్టీ జిందాబాద్ కేరళ సర్కార్ జిందాబాద్ అనే నినాదాలు చేయబడినవి గాయపడిన పికెటింగ్ చేసినవారు ఆస్పత్రిలో చేర్చబడినారు

కొన్నివారాల క్రితం తిరువాంకూరులో సోషలిస్టుల కంట్రోలులో గల మరో యూనియన్ కార్యకర్తలపై కమ్యూనిస్టు వాలంటీర్లు దౌర్జన్యం జరిపారు కొంగ్రెసు ప్రభుత్వపు అండదండలతో ఐ ఎన్ టి యు-సి- అనుసరించినటులనే ఇప్పుడు కమ్యూనిస్టుపార్టీ ప్రభుత్వంలో దానికార్మిక సంస్థలు సోదర కార్మిక సంస్థల అణచబడాస్తున్నవి

బొగ్గుగని కార్మికుల ప్రావిడెంటు నిధి

3 లక్షల మందికి పైగా కార్మికులకు ప్రయోజనాలు

కొత్తఢిల్లీ, జూన్ 17

1955-56వ ఆర్థిక సంవత్సరానికి సుమారు 3.17 లక్షల మంది బొగ్గుగని కార్మికులకు ప్రావిడెంటు సౌకర్యాలు కల్పించ ఒడ్డాయని ఈ పథకం నిర్వహణ వార్షిక నివేదికను బట్టి తెలుస్తోంది

1955 అక్టోబరు 1 వ తేదీన వెనకటి హైదరాబాదు రాష్ట్రంలోని బొగ్గుగనులకు కూడా ఈ పథకం విస్తరింపచేయబడటంతో మరో 17 వేలమంది యీపథకంవల్ల ప్రయోజనాలు పొందుతున్నారు

సమీక్షా కాలంలో యీనిధికి ఒక కోటి నలభై రెండు లక్షల రూపాయలు వసూలైంది- అంటే ఈ నిధికి సగటున నెలకు 11 లక్షల 80 వేల రూపాయలు వసూలైందన్నమాట అంతకు పూర్వ సంవత్సరంలో నెలసరి సగటు వసూలు 5 లక్షల 40 వేల రూపాయలు మాత్రమే-

ప్రొఫెసర్ మహాలనోబిస్

చైనా ప్రయాణం

కలకత్తా, జూన్ 17

ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ ప్రొఫెసర్ పి. సి. మహాలనోబిస్ గతరాత్రి కలకత్తా నుండి చైనాకు బయలుదేరారు అక్కడ ఆర్థిక ప్లానింగు, స్టాటిస్టికల్ విధానము, మానవశక్తి వినియోగమును శాస్త్రీయంగా పరిశీలించగలరు

ప్రొఫెసర్ మహాలనోబిస్ రెండవ పంచవర్ష ప్రణాళిక ముసాయిదాను సిద్ధంచేసినవారు వీరు తమపర్యటనను పూర్తి చేసుకొని వచ్చిన తరువాత భారత ప్రభుత్వమునకు తమ అభిప్రాయములు నివేదించ గలరు

డమ్‌డమ్ విమానాశ్రయం వద్ద ఒక ఇంటర్వ్యూలో ప్రొఫెసర్ మహాలనోబిస్ చైనా ప్రభుత్వం శాంపుల్ సర్వేకు అధిక ప్రాధాన్యమిచ్చినదని భారతదేశములో మనంకూడా ఈ విధానాన్ని అవలంబించాలని చైనాలో కానూ కు విషయమై కొన్ని సంగతులు చేసుకున్నట్లు తెలిపారు-

ఫ్లూవ్యాధినివారణకు ప్రార్థనలు

సికింద్రాబాద్, జూన్ 17

దేశములో అంటువ్యాధులుగా ప్రబలుచున్న ఇన్‌ఫ్లూయెంజా వ్యాధి నివారణకై సికింద్రాబాదు క్యాథలిక్ చర్చివారు ప్రత్యేక ప్రార్థనలను, ప్రార్థనా పరిరేగింపులను జరిపారు సెయింట్ మేరీ చర్చినుండి రెవరెండ్ ఫెర్నాండో నాయకత్వంలో ఒక ప్రార్థన పరిరేగింపు తీయబడినది 18 19 తేదీలందు గూడా సెయింట్ మేరీ చర్చినుండి ఉదయం 5-15 నిముషాలకు ఇట్టి పరిరేగింపులు తీయబడగలవట-

లక్క ఎగుమతి

ప్రత్యేక సంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, జూన్ 17

భారతదేశంనుంచి లక్క ఎగుమతులను ప్రోత్సహించే నిమిత్తం ఒక ఎగుమతి పోత్సాహనసంఘం ఏర్పాటు చేయబడింది దీని ప్రధాన కార్యస్థానం కలకత్తాలో ఉంటుంది విదేశాలలో ఎగుమతుల వ్యాపారాన్ని ప్రోత్సహించే నిమిత్తం ఇండియా ప్రభుత్వం యేర్పాటు చేసిన యీలాంటి సంఘాలలో ఇది తొమ్మిదవది మన దేశం నుంచి అమెరికా, బ్రిటన్, ఇటలీ, రష్యా వగైరా దేశాలకు ఏటా దాదాపు అయిదు కోట్ల రూపాయల లక్క ఎగుమతి అవుతుంది

సైకిల్ పన్ను వసూలు చేయాలి

రాంచి మునిసిపాలిటీకి బిహార్ ప్రభుత్వ హెచ్చరిక

రాంచీ, జూన్ 17

రద్దుచేయబడిన సైకిల్ పన్నును పునరుద్ధరించకున్న ఇచ్చే గ్రాంటును ఆపుచేయగలనని రాంచి మునిసిపాలిటీని బిహార్ ప్రభుత్వం హెచ్చరించినది. విదుసలల క్రితం రాంచి మునిసిపల్ బోర్డు సైకిల్ పన్నును రద్దుచేసినది-

ప్రభుత్వం అంచనాను అనుసరించి ఈపన్నుపై ఏటా 10 వేల ఆదాయం ఉంటుంది

ఈజిప్టుకు చైనా అండదండలు

ప్రధాని చౌ ఎన్ లై ప్రకటన

హాంగ్‌కాంగ్, జూన్ 17

ఈజిప్టు మరియు యితర అరబ్ దేశాల ప్రజలు వలసకత్వానికి వ్యతిరేకంగా జరిపే పోరాటంలో చైనా ప్రభుత్వం మరియు ప్రజలు స్నేహితులుగా ఉండగలరని చైనా ప్రధాని చౌ ఎన్-లై- నిన్న ప్రకటించారు ఈజిప్టు జాతీయ దినోత్సవ సందర్భంలో ఈ సందేశం ఈజిప్టు అధ్యక్షుడు కర్నల్ నాసర్‌కు పంపబడినది

తుఫాను బీభత్సం

మిలాన్, జూన్ 17

తీవ్రమైన తుఫానువల్ల అయిదుగురు చనిపోయినారు 70 మందికి గాయాలు తగిలినవనిరోమ్‌కొ పాల్సే గ్రామంనుండి తెలుస్తున్నది మరో అయిదు గ్రామాలకు గూడా తుఫానువల్ల తీవ్రనష్టం కలిగినది వందల కొలది ఇండ్లు కూలిపోయాయని చెప్పబడుతున్నది

1956-57 వ సంవత్సరంలో పొగాకు పంట

న్యూఢిల్లీ, జూన్ 17

1956 57వ సంవత్సరంలో దేశం మొత్తంమీద 9 లక్షల ఎకరాలలో పొగాకు పండించబడుతుందని నిరుటి కంటె 53 వేల ఎకరాలలోఅదనంగా యీ విడు పంట వేశారని ఆంధ్ర ప్రదేశ్, బొంబాయి, బీహార్, మద్రాసు, ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్‌లలో విత్తుల నమయంలోవాతావరణం అనుకూలంగా ఉండడమే యిందుకు కారణమని ఇప్పటి వరకు పంటపరిస్థితి తృప్తికరంగా ఉన్నదని ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖ వారు నేడొక పత్రికా ప్రకటనలో తెలియ పరిచారు

సైనిక నర్సింగు సర్వీసు

శాశ్వతాధిక కమిషన్లు

న్యూఢిల్లీ, జూన్ 17

సివిలియన్ స్త్రీ నర్సులకు సైనిక నర్సింగు సర్వీసులో సిఫిక్ లెఫ్టినెంటు హోదాలో అనగం శాశ్వతాధిక కమిషన్లు యివ్వ బడగలవని రక్షణ మంత్రిత్వశాఖ నేడొక పత్రికా ప్రకటన చేసింది, ఆ ప్రకటనలో యింకా యిలా వున్నది- "ఈ కమిషన్ల కోసం దరఖాస్తులు పంపే అభ్యర్థినులు పరిజ్ఞాన పొందిన ఆస్పత్రిలో శిక్షణ పొందినట్లు శుభ పత్రాలు, స్త్రీలు, పురుషులకు ఉపచారం చేయడంలోను మాతా శిశుసంరక్షణలోను పూర్తి శిక్షణ పొంది, రిజిస్టరు చేసుకోబడిన వారై వుండాలి అంతేగాక వారు అవివాహితులు, లేక విడాకులు యివ్వబడిన వారులేక వితంతువులు అయివుండి, 21 సంవత్సరాలనుంచి 35 సంవత్సరాలలోపు వయస్సు గలిగినవారై వుండాలి

ఈ ఉద్యోగాలకు జీతపు స్కేలు రు 225-10 275 వరకూ వున్నది. పై ఉద్యోగాలకు వెళ్ళే అవకాశాలున్నాయి జీతము, కరువుభత్యము శాశ్వత దుస్తులకు ప్రత్యేక అలవెన్సు యివ్వబడుతుంది వారికి ఉచిత వసతి సౌకర్యాలు, తదితర సౌకర్యాలు కల్పించబడతాయి ఈ ఉద్యోగాలు మొదట్లో రెండు సంవత్సరాల పాటు వుంటాయి ఆ తర్వాత కంట్రాక్టు పద్ధతిలో పునరుద్ధరించబడతాయి. దరఖాస్తు ఫారాలకు యీ క్రింది చిరునామాకు హ్రాయిలి, డైరెక్టరు జనరలు, సాయుధదళాల వైద్యశాఖ, రక్షణమంత్రిత్వశాఖ, 'యిఫ్' బ్లాక్, న్యూఢిల్లీకి హ్రాయిలి దరఖాస్తు ఫారాలు 1957 జులై 15వ తేదీలోగా చీఫ్ మెడికల్ మెట్రన్, సాయుధ దళాల డైరెక్టరు జనరలు కార్యాలయానికి పంపాలి"

భారత దేశంలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి

27°4,049 కిలోవాట్లు పెరుగుదల

న్యూఢిల్లీ, జూన్ 17

భారత దేశంలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి 1955 లో 2 734.048 కిలోవాట్లు పెరిగింది మొత్తం ఉత్పత్తి 8,59 451 మిలియన్ కిలోవాట్లు. వాడుక దార్ల సంఖ్య 1951 లో 1 677,805నుంచి 1955లో2,503 580 దాకా పెరిగింది గృహావసరాలకు విద్యుచ్ఛక్తి వాడుకదార్ల సంఖ్య 1951 లో 84,395 నుంచి 1955 లో 46 623 దాకా పెరిగింది

విద్యుచ్ఛక్తి నలకొల్పబడ్డ గ్రామాలసంఖ్య 5003 కన్న తక్కువ జనాభా వున్న తరగతిలో 1951 లో 3,019 నుంచి 1955 లో 5,016 దాకానూ, 5000 పైన జనాభాగల తరగతిలో 1,032 నుంచి 1955 దాకానూ పెరిగింది-

విద్యుచ్ఛక్తి సరఫరా సంస్థలను జాతీయం చేయడం ఈ సంవత్సరం కూడా సాగించారు 14 ప్రైవేటు యాజమాన్యం క్రిందవుండే సంస్థలనూ 3 పురపాలక సంఘ యాజమాన్యంలో వున్న సంస్థలను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు వశం చేసుకున్నాయి

ఎన్నికల గలభాలో 18 మంది మృతి

బీరుట్, జూన్ 17

ఉత్తర లెబనాన్‌లోని మిర్యాల్‌లో ఎన్నికల సందర్భంగా జరిగిన గల్లంతులో పోలీసులు కాల్పులు జరపవలసి రావడం వల్ల 18 మంది చనిపోయినారు అధిక సంఖ్యాకులు గాయపడినారు

కబడ్డీ పోటీలు

హైద్రాబాద్, జూన్ 17

ఎన్ ఎమ్ సి కప్పుకొరకు పోటీ చేయుచున్న ఆర్-ఆర్-సి, ఎన్-ఎమ్ సి జట్టులమధ్య చెడుగుడు (కబడ్డీ) ఫైనల్స్ విక్టరీ ప్లే గ్రౌండ్స్‌లో 18వ తేదీన జరుగును మేయర్ పూజ్య శ్రీ బి కిషన్‌లాల్ అధ్యక్షత వహించి పర్యవసానమున బహుమతి ప్రదానం కావిస్తారు

(ఎ-ఎన్-ఎస్)



నేడే చూడండి.

శ్రీ ధనశాయ్ ఫిలిమ్స్ వారి

రోజు 2 ఆటలు 7_0 మరియు 10_0 గం॥

రాయల్ - చిత్ర - రహత్

హైద్రాబాదు సికింద్రాబాదు హైద్రాబాదు

చౌదరి వరంగల్

Cima నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్

14 వ మహత్తర వారము

గురుదత్ వారి ప్యాస

జమ్ ఉద్ అజంతా

హైద్రాబాదు, సికింద్రాబాదు

మరియు లక్ష్మి నాందేడ్

Trupix రూపమ్ పిక్చర్స్ విడుదల

జూన్ 21 శుక్రవారము నుండి విడుదల.



"షేరూ"

డైరెక్షన్ శక్తిసామంత్

సంగీతం మదన్ మోహన్

లిబర్టి

హైద్రాబాదు

రాయల్

హైద్రాబాదు

శ్రీరామా పిక్చర్స్ విడుదల

Trupix

గోలకొండ పత్రిక

చందా రేట్లు

సంవత్సరమునకు	రు 27/-
అర్ధ సవంత్సరము	రు 14/-
మూడు నెలలకు	రు 7/-
ఒక పత్రిక వెల	7 నయాపైసలు

మూడు నెలలకు తక్కువకాలమునకు చందా తీసికొనబడదు-

మేనేజరు-

గోలకొండ పత్రిక

12 వ మహత్తర వారము.

ప్రేక్షకులచే అద్భుతముగా పొగడబడుచున్న ఉత్తమ కథానిక

అంజలి పిక్చర్స్

సువర్ణ సుందరి

(తెలుగు)

తా॥ అంజలి, నాగేశ్వరరావు, రాజసులోచన, రేలంగి గిరిజ, సూర్యకళ, గుమ్మడి

కమల్ రాజేశ్వర్

హైద్రాబాదు సికింద్రాబాదు

Trupix భూమి యారిలీజ్

భూదాన కార్యకర్తల సమావేశము

తెలుగు జిల్లాలలో ఈ క్రమ నిర్ణయం

హైద్రాబాద్, జూన్ 17

కాలడి సర్వోదయ సమ్మేళనములో చేయబడిన సంకల్పాన్ని అనుసరించి కార్యక్రమాన్ని నిర్ణయించుటకోసం కార్యకర్తల సమావేశం 1-6-1957 గాంధీ భవనములో గౌ॥ శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారి అధ్యక్షతన జరిగినది స్వామి రామానంద తీర్థ, అయ్యదేవర-కాళేశ్వరరావుగారు (స్పీకర్), శ్రీ కుందుముల నర్సింగరావు (మంత్రి) శ్రీ పి-హన్మంతరావు ఎమ్ పి మొదలగు వారు పాల్గొనారు శ్రీ ఉమ్మెత్తల కేశవ-రావుగారు తొలుత మాట్లాడుతూ సర్వోదయ సమ్మేళనము తర్వాత ఇప్పటి పరిస్థితులు, శక్తిని బట్టి నిర్దిష్టమైన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకొనుటకు యీ సమావేశం ఏర్పడినదని తెలిపిరి.

భూదానోద్యమము వ్యక్తిగత స్వామిత్వ వినర్జన దృష్టితోకూడిన గ్రామదాన సంకల్పముగ రూపొందినదని నవీన క్రాంతి భావములను నిశ్చయముగ, గ్రామ గ్రామానికి అందచేయడమే ప్రభుత కర్తవ్యమని సూచించబడెను ఇందుకుగాను తెలంగాణ ప్రాంతములోని ప్రతి జిల్లాలో ఒక తాలూకా తీసుకొని పదయాత్రలద్వారా అచ్చటి గ్రామాలన్నిటికి గ్రామదాన సందేశము అందించుటకు తీర్మానించబడెను.

హైద్రాబాదు జిల్లా మెదక్ తాలూకాలో మొదటి జూలైనుంచి, నల్లగొండ జిల్లా దేవరకొండ తాలూకాలో తర్వాత, ఇదేమాదిరిగా మహబూబ్ నగర్ ఆదిలాబాద్ జిల్లాలలో ఒక తాలూకాలో పదయాత్ర నలుపుటకు అంగీకరించబడెను మిగతా జిల్లాలలో కార్యక్రమము తర్వాత ఏర్పాటు చేయుదుము. భూవితరణ త్వరగా జరుగుట లేదని యీ కార్యక్రమములో గల సాధక బాధకములను గమనించి జిల్లాలోగల ముఖ్య కార్యకర్తల సహాయముతో 1957 అంతమువరకు యీ పనిపూర్తి చేయవలయుననియు, అంతకుముందుకు వెళ్ళడము ఎంత మాత్రము, ఉచితము కాదని నిర్ణయించబడినది.

భూ సంపకము తర్వాత తమ శిశువునుంచి భూమి స్వాధీనము చేయగల వ్యవహారము కొంటనే జరుగుట లేదని, ఇందువల్ల ఇబ్బందులు వచ్చుచున్నవని యీ విషయములో ప్రభుత్వ దృష్టాన ఆ సహకారానికి ఎంతమాత్రము కాపులేదని, పంపిణీ కార్యకర్తలు వితరణ సమితితోపత్ర వ్యవహారము చేసినచో యీలోపము కలుగకుండ దండనని తెల్పబడెను

ఆంధ్ర దేశంలో లభించిన గ్రామదానాలను ప్రస్తావన చేస్తూ, కడపజిల్లాలో గ్రామదానాల కార్యక్రమము బాగా జరిగిందని కార్యకర్తలు అద్భుత పనిచేసి- ఇటువంటి గ్రామాల పునర్ వ్యవస్థలో రాగల చిక్కులను పరిశీలించ వలయుననిరి తెలుగు- ప్రాంతములో నిర్మించబడుచున్న భూదాన గ్రామాలలోకూడ ఇటువంటి నూతనవ్యవస్థ కల్పించవచ్చునని కార్యకర్తలు దానికై ప్రయత్నించ వలెనని కోరబడెను

పట్టణాలలో యువకులు, విద్యావంతులలో ఈ నవీన భావమునందు విశ్వాసము పుట్టించుటకుగాను, పదవాడలలో సమావేశములు జరుపుచు సంపత్తి దాన కార్యక్రమాన్ని విస్తృత పరుచ వలెను విశద పరచబడెను. ప్రతి గ్రామములో కనీసము ఒక భూదాన పత్రిక నందజేయుచు, ఒక కార్యకర్త ద్వారా గ్రామస్థులకు సందేశాన్ని పదవి వినుపించే ఏర్పాటు శీఘ్రమవలెనని సూచించబడెను. భావములలో క్రాంతిరానిది, ఆచరణలో క్రాంతి రాజాలదను విశ్వాసము కార్యకర్తలలో కలిగినప్పుడే యీ కార్యక్రమము జరుగునని వినతిచేయబడెను. తర్వాత ప్రార్థన జరిగినది ప్రార్థనానంతరము శ్రీ రామకృష్ణారావుగారు మాట్లాడుచు భూదానోద్యమము విస్తృతమై సుశక్తిగలదగు క్రాంతి స్వరూపము దాల్చినదని, గ్రామము భూమి గ్రామానికి చెందిన తర్వాత పెరుగగల నూతన వ్యవస్థ గురించి ప్రభుత్వ ప్రణాళికలతో సమన్వయ పరచగల నూతన మార్గము రూపొందగల అవకాశము కలదనియు ఈ విషయమై ప్రదానమంత్రి నెహ్రూ పండితుడు ఆచార్య వినోబా భావేతో కలుపనున్నారని కార్యకర్తలు యీ క్రాంతి ఉద్యమము పై విశ్వాసముంచి శక్తివంచన-తీసుకుండా పనిచేయవలయునని కోరిరి

శ్రీ రామకృష్ణధూత్ కృతజ్ఞతలతో సమావేశము ముగిసెను

భూమికి కృత్రిమ ఉపగ్రహం

సోవియట్ దేశంలో నిర్మాణం

మాస్కో జూన్ 17

శాస్త్రీయ పరిశీలనల కోసమై భూమికి కృత్రిమ ఉపగ్రహాన్ని పంపడానికి అవసరమైన రాకెట్లనూ, తదితర యంత్ర సామగ్రిని అనేక సంవత్సరాలు కృషి చేసి సోవియట్ శాస్త్రజ్ఞులు తయారుచేశారు సోవియట్ దేశ శాస్త్రవిజ్ఞాన పరిషత్తు అధ్యక్షుడు నెస్మియానోవ్ ప్రవ్దా పత్రికలో ఒక వ్యాసంవ్రాస్తూ యీ విషయం తెలియజేశారు సోవియట్ దేశంలో తయారయిన మొట్టమొదటి భూ ఉపగ్రహం భూమినుండి కొన్ని వందల కిలోమిటర్ల దూరంలో భూమి చుట్టూ తిరుగుతుంది ఇందువల్ల వాతావరణపు ఉపరి భాగం గురించిన వివరాలను పరిశీలించడానికి వీలవుతుంది

రాబోవు అంతర్జాతీయ భూవిజ్ఞాన సంవత్సరంలో సోవియట్ దేశంలోనూ, అమెరికాలోనూ అటువంటి ఉపగ్రహాలు అనేకం విడిచిపెట్టబడతాయి వాటి సాయంతో ఒక విస్తృత శాస్త్ర విజ్ఞాన పరిశోధనా కార్యక్రమం అమలు జరుగుతుంది ఈ ఉపగ్రహాల సాయంతో సేకరించబడే వివరాలు, అంతర్జాతీయ భూపదార్థ విజ్ఞాన సంవత్సరంలో సేకరింపబడే సమాచారానికి బాగా తోడపడుతాయి

సోవియట్ దేశంలో భూమికి కృత్రిమ ఉపగ్రహాన్ని పంపడం, పరిశుద్ధి శక్తులను లొంగదీసుకునేందుకు వివిధ దేశాలలో శాస్త్రజ్ఞులు చేసే కృషికి దోహదమవుతుంది

పశ్చిమ గోదావరి జిల్లా

25 ఎన్. ఇ ఎస్. బ్లాకుల ఏర్పాట్లు

హైద్రాబాద్, జూన్ 17

పశ్చిమ గోదావరిజిల్లా జాతీయ విస్తరణ సర్వీస్ బ్లాకులుగా విభజించబడినది ప్రభుత్వం ఇందుకు అవసరమైన సుంకారి ఇచ్చినది గూడా

ప్రస్తుతపు దింతలపూడి కొయ్యలగూడెం మ్యూనిటీ డెవలప్‌మెంటు బ్లాకులు రెండవ మూడవ బ్లాకులుగా కలుపబడినవి 25 ఎన్ ఇ- ఎస్ బ్లాకులపేర్లు ఇవి -

భీమడోలు, దెందులూరు, పెదపాడు, పులకవల్లి, నిడదవోలు గోపాలపురం, వీరవాసరం, ఉండి, పెనుగొండ, అత్తిలి, పాలకొల్లు, మొగల్తూరు, ఆచంట రుస్తుంబండ, కామవరపుకోట, చింతలపూడి, పోలవరము, బుట్టాయగూడెం, కొయ్యలగూడెం

ములుగు బ్లాకులో ఫిబ్రవరి నెలలో 420 పుణ్యగుల ఎన్నుకుంటబడినవి ఈ కాలంలో 19 కంపోస్టు గోతులు త్రవ్వబడినవి సహకార సంస్థలందు 45 మంది కొత్త సభ్యులు చేర్చుకొనబడ్డారు

మంచినీటి వాడకం

వివిధ నగరాలలో

హైద్రాబాద్, జూన్ 17

జరిగేషన్ మరియు విద్యుచ్ఛక్తి మంత్రి జె. వి. నరసింగరావుగారు బొంబాయిలో రోజు ఒక్కంటికి త్రాగుటకి నగరాన 100 గ్యాలన్ల నీరు కలకత్తాలో 90 గ్యాలన్లు మద్రాస్‌లో 40 గ్యాలన్లు హైద్రాబాద్‌లో 24 గ్యాలన్లు వాడుకొంటున్నారని నేను తెలియజేశాను.

దేవనూరు ప్రాజెక్టు మరియు మీర్ ఆలం చెర్వు స్కీము పూర్తి అయిన తర్వాత అంటపగరాల ప్రజలకువాడుకొనుటకు నీరు మనిషికి సగటున రోజు ఒక్కంటికి 40 గ్యాలన్లదొరుకునట్లు సరఫరా చేసుబడగలదని సూచించారు

తీవ్రజ్వర వ్యాప్తి

ఓరోధానికి చికిత్స

హైద్రాబాదు జూన్ 17

తీవ్రజ్వర వ్యాధి నివారణకుగాను ఈ ఒకవేళ హెమిమియోపతి కొవధములవల్ల ఉపయోగము కలుగునని డా॥ వి రాజలింగంగారు తెలుపుతున్నారు

ఇదు ఈ "ఫ్లూ" వ్యాధి ఆసియా ఖండమంతట వ్యాపించి పలాశ ప్రజల ఆరోగ్యాన్ని భంగపరుస్తూ మృత్యువుతాత పడవేస్తున్నది

హెమిమియోపైద్య విధానము ద్వారా అతి త్వరగా ఈ వ్యాధిని నివారింపవచ్చును ఇది సోకిన వారికి ప్రథమమున జ్వరము, తలనొప్పి, జలుబు మరియు శరీరమునందు నొప్పులు మొదలగు చిహ్నములుపొడగట్టును 24 గం॥ మొదలు 72 గం॥ వరకు ఈవ్యాధి చిహ్నములుగుర్తింపబడవు కావున డాక్టర్లు రోగిని నిదానముగా పరీక్ష చేయవలెను

కండరములు నీరసము చెందుట, చలివ్వరము, సుగతయున్న కెల్సిమియం, ఎముకలుపగిలి పోవుచున్నట్లు కొన్నియున్నచో యాపాటూరియమ్ టార్చ్ వ్యాధి ఆకస్మికముగా వచ్చుట నిస్త్రోక్ అర్‌సెనిక్ అల్బుమ్ అలుబు లక్షణములుకుక్కు వాపు శ్వాసదుర్వాసన, మెర్క్యురస్ కాళ్ళచేతులు బరువు కదలిక వల్ల బాధనుచురుసాప్ ఎకోనైట్ రూస్టాక్ నైట్రెంబల్ సరియైన హోమియోలలో వాడినయెడల అతి స్వల్ప కాలములో వ్యాధి నివారణ కాగలదు-

పరిశ్రమలలో ఆధునికీకరణ

ఒప్పందం ఖరారయినది

న్యూఢిల్లీ, జూన్ 17

పారిశ్రామిక సంస్థలలో ఆధునికీకరణ పథకాలను అమలు జరిపేటప్పుడు యజమానులూ, కార్మికులూ సంప్రదింపులు జరిపి పరస్పరం సహకరించుకోవడం ఎంతయినా అవసరమని కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ రూపొందించిన ఒక ఒప్పందం ఖరారయినదాలో పేర్కొనబడింది

భారత రాజధానిలో పదేనెల 11,12 తేదీలలో జరిగే భారత కార్మిక సహకార సమావేశంలో యీ ఖరారయినదా చర్చింపబడుతుంది

అది ఒక సారి ఉద్యోగంలోంచి తీసివేయబడిన ఉద్యోగులను తిరిగి అదే యజమానివద్ద ఉద్యోగంలో చేరేందుకు ప్రాధాన్యం చూపాలని యీ ఒప్పందం పేర్కొంటున్నది - ఉభయ పక్షాల మధ్యా ఏదైనా ఒక విషయమై భేదాభిప్రాయం వచ్చినప్పుడు ఆ విషయాన్ని ఒక తీర్పు సంఘానికి వదిలి పెట్టాలనీ, ఆ సంఘ సభ్యుల పేర్లు ఉభయపక్షాలకూ ఆమోదకరంగా ఉండాలనీ కూడా యీ ఒప్పందంలో ఉంది

ఇండీ ఒంగాయధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం.

సిద్దంబర్ బజార్.

టెలిఫోన్ నం 4890

హైద్రాబాదు, జూన్ 17

బంగారం	105 0 0
ఆశోకచీపులు	105-8-0'
పవరను	71 0 0
కాండి 100 తు	కి. 182 0 0
చిల్లర	1-13 9

కళాశాలల్లో మూడేళ్ల డిగ్రీ తరగతులు

రు. 25 కోట్లు ఖర్చుకాగలదని అంచనా

న్యూఢిల్లీ, జూన్ 17

కళాశాలలలో మూడేళ్ళడిగ్రీతరగతులను ప్రవేశపెట్టేందుకు అయ్యే ఖర్చును అందజా వేసేందుకు ప్రభుత్వం నియమించిన కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది ఈ సంస్కరణను తీసుకురానడానికి కనీసం 25 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని యీ కమిటీ అభిప్రాయపడింది

ఈ కమిటీ సిఫార్సులను భారత ప్రభుత్వారి ఆమోదించింది. విశ్వవిద్యాలయ సంస్థ గ్రాంటులతోనూ, రాష్ట్ర ప్రభుత్వాలతోనూ సంతృప్తిపరుపులు జరిపి భారత ప్రభుత్వం యీ సిఫారసులను వీలైనంత త్వరలో అమలు జరిపేందుకు చర్యలు తీసుకుంటుంది

మూడేళ్ళడిగ్రీ తరగతులుప్రారంభింపబడుతున్న యీ తరుణంలో కళాశాలలలో విద్యార్థుల సంఖ్యనుకూడా పెంచేందుకు తగిన చర్యలు తీసుకోబడాలని అందుకై సిలబస్‌లను సవరించి గ్రంథాలయాలను వృద్ధిచేసి పరిశోధనాలయాలను విస్తృతం చేయాలని కూడా యీ సంఘం సిఫార్సు చేసింది

డెన్మార్క్‌లోని సహకార పాడి కేంద్రం

భారత ప్రధాని సందర్శన

కోపెన్ హేగన్, జూన్ 17

అతి ఆధునికమైన సహకారపాడి కేంద్రాన్ని చూపించుటకై 80 మైళ్ళ స్పీడుగల కారులో ప్రధాని నెహ్రూ నిన్న మధ్యాహ్నం తీసుకొని వెళ్ళబడినారు వీరికి ఆదర్శ వ్యవసాయ క్షేత్రం డెన్మార్ రాజవంశీకుల శ్మశాన వాటిక చూపించబడినవి

నెహ్రూ కోపెన్‌హేగన్‌కు తిరిగి వచ్చిన తర్వాత జేనస్ ఆటమిక్ సైంటిస్టు ప్రొఫెసర్ నిఫెల్స్‌బోర్ విందు ఇచ్చారు.

వెటరినరీ వార్తలు

గుర్జా బుచ్చయ్యగారి వెటర్నేరియన్ కమీషన్ ఏజంట్

టెలిఫోన్ నం. 4941

(కల్దారు రోడ్లు)

హైద్రాబాద్, 14 6-56

120 శేర్ల వల్లా ఒక్కంటికి

దొడ్డుబియ్యం	52-0 0	56-0-0
సాంబర్లు కొ॥	57-0 0	60-0 0
సాంబర్లు కొ॥	66-0 0	70 0-0
నూకలు	38 0-0	43 0-0
వరంగల్ సాం॥కొ॥	70 0 0	71-0-0
కందులు పెద్దవి		46-12 0
కందులు చిన్నవి	43 8 0	45 0-0
మినుములు		66-0-0
పెసలు		49 0-0
జొన్నం	36 0-0	43-0 0
తెల్లజొన్నలు	440-0	43 0-0
పచ్చజొన్నలు	41 0 0	42-8 0
మిరపకాయలు	100 0 0	160 0 0
పసుపు	41 0 0	48 8-0
పెసర్లు	47-12-0	48 0 0
ఉల్లిగడ్డ కొత్తది	17-0-0	21-0 0
చింతపండుకొత్త	31-0 0	40-0 0
తెల్లనువ్వులు	100 0-0	120 0 0
బోధన్ శక్కర (నం॥ 18)		106 0 0
పెద్దకందిపప్పు		62-0 0
చిన్నకందిపప్పు	57-0-0	60 0 0
శనగపప్పు	51 0-0	53 0 0
పెసరపప్పు	63 0 0	66 0 0
మినుపప్పు	90-0 0	94 0 0
లంకపిండి	50 0-0	52 0 0
పులుపలు	26 2 0	28 8 0

12 శేర్ల మణుము

అల్లం	1 0 0	1 8-0
రాల్లిగడ్డ	5 0 0	6 8-0
వల్కు-సూని	16 14 0	17 0 0
ఆలుగడ్డ	3 12-0	4-4-0

40 శేర్ల మణుము

నెయ్యి	120-0 0	135 0 0

ఈ ప్రకారం యీరోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన సరుకులు పంపవచ్చును; తెప్పించుకోవచ్చును

సాగు సమస్య పరిష్కారానికి వ్యవసాయ పరిశోధనలు

కేంద్రమంత్రిత్వశాఖల సమన్వయ సంఘ సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 17

కేంద్ర ఆహార, వ్యవసాయమంత్రిత్వశాఖ, కేంద్రసమాజాభివృద్ధి మంత్రిత్వశాఖల సమన్వయ సంఘం సమావేశం కేంద్ర వ్యవసాయశాఖ కార్యదర్శి శ్రీ పి.ఎస్ ధావర్ అధ్యక్షతక్రింద ఇక్కడ జరిగింది ఉభయ మంత్రిదంశాఖల ఉన్నతోద్యోగులూ యీసమావేశానికి హాజరయ్యారు

సాగు సమస్యల పరిష్కారానికి వ్యవసాయ పరిశోధనలను తీవ్రంగా సాగించాలనీ, పరిశోధనల ఫలితంగా తెలిసిన కొత్తకొత్త విషయాలను రైతులకు ఎప్పటికప్పుడు తెలియ జేయాలనీ, ఇందుకు రాష్ట్రాలస్థాయిలోనూ, పాంతాల స్థాయిలోనూ ఉన్నపరిశోధక సంఘాలు కృషిచేయాలనీ యీ సమావేశం అభిప్రాయపడింది

వ్యవసాయవిజ్ఞానగోష్ఠులలోపాల్గొనేందుకు కర్షకులకు అవకాశం కల్పించాలని కూడా యీ సమావేశము సిఫార్సుచేసింది

9000 మంది శరణార్థులకు ఉద్యోగాలు

పశ్చిమ బెంగాలు, త్రిపుర రాష్ట్రాలలో

కలకత్తా, జూన్ 17

పశ్చిమ బెంగాలు, త్రిపుర రాష్ట్రాలలో 9000 మంది శరణార్థులకు ఉద్యోగాలు కల్పించగల 21 పారిశ్రామిక ప్రణాళికలను ఇండియా ప్రభుత్వం ఇంతవరకు ఆమోదించింది మొత్తం 241 కోట్ల రూపాయలు ఖర్చుకాగల యీ ప్రణాళిక ప్రకారం 8 నేత మిల్లులు, 1 పంచదార మిల్లు మట్టి, రాతిపాత్రలు కాల్షియం కార్బనేటు కర్మాగారాలు స్థాపించబడనున్నవి

అవినీతికి పాల్పడినందున 1956 సెప్టెంబర్‌లో రెవెన్యూశాఖకు చెందిన డిప్యూటీ తహసిల్దారు ఒకరు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే డిస్‌మిస్ చేయబడినారు

శ్రీ వి. వి. గిరి ఎన్నికల పిటీషన్

జులై 10వ తేదీన విచారణ

హైద్రాబాద్, జూన్ 17

వి వి గిరి పెట్టుకున్న ఎన్నికల పిటీషన్ విచారణకు ఎలక్షన్ ట్రిబ్యూనల్ జడ్జి డబ్ల్యు ఎస్. కృష్ణస్వామి నాయుడు జులై 10వ తేదీని నిర్ణయించారు ఈ వివాదానికి సంబంధించి పక్షాలు వ్రాతమూలకంగా స్టేట్ మెంట్లను ఫైల్ చేయుటకు అనుకూలంగా ఈ తేదీ నిర్ణయం జరిగినది

శ్రీ బద్రివిశాల్ పిట్టీ

తిరిగి జూలై 10న ఎలక్షన్ పిటీషన్ విచారణ

హైదరాబాదు, జూన్ 17

బద్రివిశాల్ పిట్టీ దాఖల్ చేసిన ఎన్నికల పిటీషన్ సందర్భంలో కౌంటర్ స్టేట్‌మెంట్లను జులై 6వతేదీన కాని అంతకు ముందుగాని కోర్టుకు అందచేయాలని ఎలక్షన్ ట్రిబ్యూనల్ జడ్జి డబ్ల్యు ఎస్ కృష్ణస్వామినాయుడు ఆదేశించారు జులై 10వ తేదీన ఈ కేసు విచారణ జరుగగలదు

హెచ్చరిక

గడ్డమీది పెద్ద బుచ్చిగౌడుకు మల్లమ్మ మరియు చంద్రమ్మ ఇద్దరు భార్యలు చిన్న భార్య చంద్రమ్మ జీవిత పర్యంతరము పత్రేసంబరు 213 నుండి సగము భూమి అనుభవించుటకు చెప్పి చనిపోయినాడు వారి ఇష్ట ప్రకారము ఇంతవరకు అనుభవిస్తు ఉన్నది కాని ఇప్పుడు అట్టి ఆస్తిని అమ్ముటకు దలచినట్టు తెలుస్తున్నది సదరు భూమి కాని వేరే ఇతర స్థిరచరాస్తులను కాని ఎవరు కొనవలదని హెచ్చరిస్తున్నాను. కొన్నయెడల నేను తీసుకొను చర్యకు నష్టపడగలరు.

ఇట్లు

వెంకటరామయ్య

(దత్త పుత్రుడు)

మారేపల్లి గ్రామ సంగం

జిల్లా మెదకుపాడు

యు. ఎస్. ఎస్. ఆర్.

పుస్తక ప్రదర్శనం

నేడు సా॥ 6-0 గం॥ కు

ఎక్జిబిషన్ గ్రౌండ్స్ హైద్రాబాద్‌న

ప్రారంభించబడును

1957 జులై 2 వ. తేదీ వరకు

ప్రతిరోజు సా॥ 4_0 గం॥ నుండి 9-0 గం॥ ...

ఉచిత ప్రవేశము.

అదనపు సౌకర్యములతో

ప్రఖ్యాత లాంబ్రెట్టా డిలక్స్

మోటారు సైకిళ్లు వచ్చినవని తెలుపుటకు సంతోషించుచున్నాము.

నేడు సాయంత్రము 5-0 గంటలకు

సికింద్రాబాద్ జంఖానా రేస్‌కోర్సు వద్ద జరుగు ప్రదర్శనకు తప్పక దయచేయ గలరని ఆశించుచున్నాము

బాంబే సైకిల్ & మోటారు ఏజన్సీ లిమిటెడ్.

మహాత్మా గాంధీ రోడ్

కర్బలా మైదాన్, సికింద్రాబాదు. (ద)

ఫోన్ 6891.

(Saba)

గమనిక

మా పత్రికలో ప్రచురణ కొరకు రచనలను పంపువారు కార్యాలయపు వ్యక్తుల పేర్లకు పంపరాదు. దాని వలన ఆలస్యమగుటయే కాక, కార్యాలయపు నియమములను ఉల్లంఘించిన వారగుదురు మేనేజరు గోలకొండ పత్రిక, హైదర్‌గూడ, హైద్రాబాదు అని మాత్రము ఎడ్రసు వ్రాయవలెను.

మేనేజ

గోలకొండ పత్రి

అస్సాం కంపెనీ నూనెశుద్ధి కర్మాగార సమస్య

జులైలో తిరిగి పరిశీలించుటకు మౌలానా ఆజాద్ హామీ

కొత్తఢిల్లీ, జూన్ 17

అస్సాం ఆయిల్ కంపెనీ నూనె శుద్ధి కర్మాగారాన్ని ఏర్పాటులో ఏర్పాటుచేయవలసినది భారత ప్రభుత్వము ఇంకా తుది నిర్ణయాన్ని తీసుకొనలేదు ఈసమస్యను తాత్కాలికంగా వాయిదావేసినది ప్రధానినెహ్రూ ఐరోపా దేశాల పర్యటననుండి తిరిగి వచ్చిన తర్వాత జులైలోఉన్నతస్థాయి సమావేశం జరుపబడి ఉభయ పక్షాలకు అంగీకార యోగ్యంగా నిర్ణయంతీసుకొనబడగలదు కేంద్ర మంత్రి మౌలానా ఆజాద్‌ను ఐదుగురుసభ్యుల అస్సాం ప్రతినిధివర్గంకలసిన తర్వాత వారికి ఈసమాచారం అందివ్వబడినది మౌలానా ఆజాద్ జులైలో ఏర్పరచబోయే సమావేశంలో అస్సాంప్రభుత్వం మరియుప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రతినిధులు పాల్గొని నిపుణుల కమిటితో కర్మాగారస్థల నిర్ణయంపై స్వేచ్ఛగా చర్చలుజరిపి పరస్పర అంగీకార యోగ్యమైన నిర్ణయానికి రాగలరు

అస్సాం రాష్ట్రం వెలుపల నూనె శుద్ధి కర్మాగారాన్ని స్థాపించడాన్ని రాష్ట్ర ప్రజలు పూర్తిగా వ్యతిరేకిస్తున్నారని కాంగ్రెస్ అధ్యక్షులు ఢేబరుకు ఈ ప్రతినిధివర్గం విన్నవించినది తిరిగి వీరు నేడు గూడా ఢేబర్‌ను కలుసుకొనగలరు మౌలానా ఆజాదును కలుసుకొన్నతర్వాత వారుప్రతినిధివర్గమునకు నూనెశుద్ధి కర్మాగారాన్ని అస్సాంలో ఏర్పాటుచేయడానికి తమకు అభ్యంతరంలేదని ఇందుకుగల సాంకేతిక తదితర అవరోధాల పరిశీలించి నిర్ణయానికి రావలసిఉన్నదని వివరించారు ఇంకా ఆజాద్ బిహార్ రాష్ట్రంలోని బేరానిలో ఈ కర్మాగారాన్ని ఏర్పాటుచేయడానికి తాత్కాలికంగా ఎందుకు నిర్ణయంతీసుకొనబడినది తిరిగి విచారింపబడగలదని సూచించారట

నూనె శుద్ధి కర్మాగార స్థాపన స్థల నిర్ణయం చేయడానికి భారతప్రభుత్వం నియమించిన నిపుణుల కమిటి ఈకర్మాగార స్థాపనకు కలకత్తాకు తర్జీనిఇచ్చి అక్కడ వీలుకానిచో బిహారులోని బరోనిని రెండవస్థలంగా సూచించినది ఇదికూడా వీలుకానిచో అస్సాం రాష్ట్రంలోని గౌహతిపట్టణాన్ని సూచించినది అస్సాంలోని గౌహతిలో కర్మాగారం స్థాపింపబడవలసివచ్చిన రు 48 కోట్లు మూలధనం కాగలదని ఈకమిటి అంచనా వేసినది ఇదేవిధంగా కలకత్తాబారోనిలలో అయిన ఎంతఖర్చుకాగలదో తెలియనది

అగ్గి పెట్టెలమీద ఎక్సైజు సుంకం

లఘు పరిశ్రమలకు తగ్గింపు

న్యూఢిల్లీ, జూన్ 17

లఘు పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వడానికి భారత ప్రభుత్వం జూన్ 12 నుంచి అగ్గిపెట్టెలమీద ఎక్సైజు సుంకాన్ని తగ్గించదలచిందని అధికారిక ప్రకటించింది తగ్గింపు రేట్ల విధానం ఈ క్రింది విధంగా వుంటుంది

1 ఉజ్జాయింపుగా పెట్టికి 60 పుల్లలుండే అగ్గిపెట్టెలు తయారుచేసే ఫ్యాక్టరీల్లో ఉత్పత్తి

(ఎ) రోజుకు 25గ్రోసుల పెట్టెలకు తగ్గకుండా 100 గ్రోసుల పెట్టెలకు మించకుండా ఒక గ్రోసు పెట్టెలకు నాలుగు రూపాయల అరవై నయా పైసలకు బదులుగా ఒక గ్రోసు పెట్టెలకు నాలుగు రూపాయల యాభై నయాపైసలు

(బి) రోజుకు ఇరవై ఐదుగ్రోసుల పెట్టెలకు మించకుండా వుంటే ఒక గ్రోసు పెట్టెలకు నాలుగు రూపాయల వంతైతే అయిదు నయాపైసలకు బదులుగా ఒక గ్రోసు పెట్టెలకు నాల్గు రూపాయల ముప్పై నయాపైసలు

(సి) రోజుకు ఇరవై ఐదుగ్రోసుల పెట్టెలకు తగ్గకుండా 100 గ్రోసుల పెట్టెలకు మించకుండా వుంటే ఒక గ్రోసు పెట్టెలకు రెండు రూపాయల తొంభై నయాపైసలు

(డి) రోజుకు ఇరవై ఐదు గ్రోసుల పెట్టెలకు మించకుండా వుంటే ఒక గ్రోసు పెట్టెలకు రెండు రూపాయల ఎనభై నయాపైసలు

వస్త్రవ్యాపారస్తుల ప్రతినిధివర్గం

రాష్ట్రఆర్థిక మంత్రిని కలువడానికి నిర్ణయం

సికింద్రాబాద్, జూన్ 17

వస్త్రముల అమ్మకముపై పెంచబడిన అదనపు పన్నులకు ఆక్షేపణ సూచకముగా సికింద్రాబాదు బట్టల టోకు వ్యాపారస్తుల సంస్థవారు ప్రారంభించిన హర్తాళ్‌తో ఏకీభవిస్తూ కరీంనగర్ జిల్లా బట్టల టోకు వ్యాపారస్తులు కూడా హర్తాల్‌ను కొనసాగిస్తున్నారు

పై సంస్థవారు ప్రకటించిన ఒక పత్రికా ప్రకటన ప్రకారము చర్యా సంఘము ఆఫీసుకు ఆందోళనచర్యను ప్రోత్సహించు సమాచారములు వివిధ వ్యాపార సంస్థలనుండి వచ్చుచున్నవి

జంట నగరములలోని వివిధ వ్యాపారసంస్థల ప్రతినిధివర్గములతో ప్రస్తుత హర్తాళ్ సందర్భంగా ఉత్పన్నం కాగలస్థితిని చర్చించుటకు ఒక సమావేశము జూన్ 18న ఏర్పాటు చేయబడినది

జూన్ 16 నుంచి అమలులోకివచ్చిన సాధారణ అమ్మకం పన్నుల సవరణ చట్టంప్రకారం వర్తకంలోఉన్న ఇబ్బందులను ఆర్థికమంత్రి శ్రీ గోపాలరెడ్డికి తెలుపుటకు ఒక రాయబారరావన్ని పంపటానికి సికింద్రాబాదు బట్టల టోకు వ్యాపారులు యోచించుకున్నారు

పై సంస్థ ఇప్పటికే ఒక మెమోరాండమును ప్రభుత్వానికి దాఖలు చేసినట్లు తెలియవచ్చినది

ఆంధ్రప్రదేశ్ సోషలిస్టు పార్టీ మహాసభలు

ఈ నెల 24 25 తేదీలలో

కొండూరు, జూన్ 17

ప్రథమాంధ్రప్రదేశ్ సోషలిస్టు పార్టీమహాసభలు జూన్ 24 25 తేదీలు సోమ, మంగళవారములలో బెజవాడ తాలూకా కొండూరు గ్రామంలో జరుగుతవి మహాసభలకు సోషలిస్టు నాయకులు, పార్లమెంటు సభ్యులైన శ్రీ విజయ రామరాజుగారు అధ్యక్షత వహిస్తారు మహాసభలలోపాల్గొనుటకు డాక్టరు లోహియా, మధులిమయే, ఆంధ్రోనిపిళ్ళైగార్లువస్తున్నారు జిల్లాబోర్డు ఎన్నికలు ఆగస్టులో సత్యాగ్రహ నిర్ణయము మొదలగు ముఖ్య విషయములు మహాసభ చర్చనీయాంశములలో గలవు భోజన వసతులు ఆహ్వాన సంఘము ఏర్పాటు చేస్తున్నది

ఉత్తర ప్రత్యుత్తరములు కార్యదర్శి, ఆహ్వాన సంఘము, సోషలిస్టు పార్టీ మహాసభలు కొండూరు(వయా) కొండపల్లి బెజవాడ తాలూకా అని వ్రాయవలసిందిగా కోరుతూ ఆహ్వాన సంఘాధ్యక్షు, కార్యదర్శులు శ్రీయుతులు డి మధుసూదనరావు, కె గోపాలరావుగారు వ్రాస్తున్నారు

అనుమానంపై ఇరువురు స్త్రీల అరెస్టు

జామీనుపై విడుదలకు మెజిస్ట్రేటు ఉత్తర్వు

హైద్రాబాద్, జూన్ 17

అసాధారణ పరిస్థితుల్లో పోలీసులు రాజమ్మ మరియు జానకీబాయి అను వారలను అరెస్టుచేయడంపై మూడవ డివిజన్ ఫస్టుక్లాస్ సిటీ మెజిస్ట్రేటు అగారెడ్డి విచారణజరిపి విడుదలకై ఉత్తర్వుచేశారు వీరిని జుడీషియల్ ఎంక్వయిరీకై రిమాండులో ఉంచుటకు పోలీసువారు దరఖాస్తు పెట్టుకొని ఉండిరి

రిమాండుకై పెట్టుకొనబడిన దరఖాస్తును నిరాకరిస్తూ మెజిస్ట్రేటు ఈ ఇద్దరిని జాయిలుపై విడుదలకు ఆదేశించారు

అమృతసర్ పోలీసుల కోర్కెపై నగరపోలీసులు రాజమ్మ జానకీబాయి అనువారలనుఅరెస్టుచేశారు ఈఅరెస్టు చేయుటకై తగు అధికారినుండి ఎట్టి వారెంటుగాని లేదు లేక వీరు ఏమైన నేరముచేసినట్లు ఫిర్యాదులేదు అందువల్ల మెజిస్ట్రేటు రెండురోజులలోగా వీరిపై అరెస్టుచేయుటకు కారణములు తెలుపవలసినదిగా పోలీసువారిని కోరారు వీరి అరెస్టు అమృతసర్ పోలీసుల కోర్కెపై జరిగినదని అనుమానంపై ఒరిగినది

నూలు బట్టల మిల్లులు

2 కోట్ల రూపాయల ఋణం

న్యూఢిల్లీ, జూన్ 17

దేశంలో వివిధ రాష్ట్రాల్లో ఉన్న ఆరు బట్టల మిల్లులలో ఉన్న ఆధునిక యంత్రాలు నెలకొల్పే నిమిత్తం 1 95 కోట్ల రూపాయలు రెండు జనపనార మిల్లులకు 55లక్షల రూపాయలను మంజూరు చేయాలని నేడు న్యూఢిల్లీలో సమావేశమైన జాతీయ పారిశ్రామికాభివృద్ధి సహాయ సంస్థ డైరెక్టర్ల సంఘం వారు నిర్ణయించారు

టోకువస్త్రవ్యాపారులచే దుకాణాలమూసివేత

వరంగల్, నిజామాబాద్‌లలో గూడా

హైద్రాబాద్, జూన్ 17

ఇక్కడికి అందిన సమాచారాన్ని బట్టి హైద్రాబాద్, సికింద్రాబాద్ నగరాల హోల్‌సేల్ క్లాత్ మర్చెంట్సు హెచ్చింపబడిన అమ్మకంపన్ను రేటుకు ఆక్షేపణ సూచకంగా జరుపుచున్న దుకాణాల మూసివేతలో నిజామాబాద్, వరంగల్ టోకువస్త్ర వ్యాపారులు పాల్గొనగలరని తెలియుచున్నది

పబ్లిక్ ఎకౌంట్సు కమిటి సమావేశం

కొత్తఢిల్లీ, జూన్ 17

పబ్లిక్ ఎకౌంట్సు కమిటి జులై 2వ తేదీవరకూ పార్లమెంటు భవనంలో సమావేశమై 1954-55 వ సంవత్సరపు తంతి తపాలా శాఖ ఎపోర్టింగ్ యేషన్ పద్దులను 1956 వ సంవత్సరపు ఆడిట్ నివేదిక రెండవ భాగాన్ని, 1957 వ సంవత్సరపుఆడిట్ నివేదిక మొదటిభాగాన్నీపరిశీలిస్తుంది

1954-55, 1955-56 వ సంవత్సరాల దామోదరలోయ శాఖ పద్దులను, ఆడిట్ నివేదికలనూ కూడా ఆ సంఘం పరిశీలిస్తుంది

జులై 1 వ తేదీ సోమవారంనాడు యీ సంఘ సభ్యులు ఇష్టాగోష్ఠిసమావేశమొకటి జరుపుతారు

మాస్కోనుండి తెలుగులో గ్రంథప్రచురణలు

వచ్చే యేడాది నుండి ప్రారంభం అవుతున్నట్లు ఎవోచకోస్కీ వివరణ

హైద్రాబాద్, జూన్ 17

వచ్చే యేడాదినుండి మాస్కోలో రష్యన్ గ్రంథాల అనువాదాలు తెలుగులో కూడా ముద్రించడం ప్రారంభింప బడగలదు ఇప్పుడు ఉర్దూ, బెంగాలీ, హిందీ భాషల్లో మాత్రమే పుస్తక ప్రచురణ సాగుతున్నది అని ఎవోచకోస్కీ (ఇండియాలోని రష్యా వ్యాపార ప్రతినిధి వర్గం) విలేఖరుల గోష్ఠిలో తెలిపాడు

ఎగ్జిబిషన్ మైదానంలో రేపు ప్రారంభింప బడనున్న రష్యన్ గ్రంథ ప్రదర్శనం నేడు పత్రికలవారికి చూపబడింది రష్యాలోని ఏకైక గ్రంథ ప్రచురణ సంస్థ "మెట్రోపోలిటన్ యేగ్నిగా" అధ్యర్యాన యీ ప్రదర్శనం ఏర్పాటవుతున్నది ఇండియాలో ఢిల్లీ, బొంబాయిల్లో మాత్రమే యీ ప్రదర్శనం నిర్వహింప బడింది ఇక్కడ ఈ ప్రదర్శనం 15 దినాల పాటు ఉండి కలకత్తాకు మారుతుంది దాదాపు 3509 వరకూ గ్రంథాలూ, పత్రికలు, చిత్రపటాలు గల యీ ప్రదర్శనానికి సంబంధించిన టార్పాలిన్లతో కూడిన ఉక్కుచట్రాల శిబిరం, పుస్తకాలుంచిన కేసులు అన్నీ తేలికగా రవాణాకు అనుకూలించే తీరున ఉన్నాయి

ఇండో సోవియట్ సాంస్కృతిక సంఘాల అధ్యక్షుడు శ్రీ వి కె భాగే పత్రికల వారిని ఎవోచకోస్కీకి పరిచయం చేశారు

ఈ ప్రదర్శనంలో భారతీయ రచయితలు వ్రాసిన గ్రంథాలు, పురాణ భారతీయ గ్రంథాల రష్యన్ అనువాదాలు చక్కగా ప్రదర్శింపబడ్డాయి

రష్యాలో ముద్రింపబడిన పోస్టల్ బిళ్ళలుకూడా చూపబడ్డాయి వీటిలో గత డిసెంబరులో విడుదల చేయబడిన కాళిదాస్ స్టాంపులుకూడాఉన్నాయి, ఆయా విభాగాల వారిగా పుస్తకాలు ఏర్పాటు చేయబడ్డాయి

ఎవోచకోస్కీ విలేఖరులతో ముచ్చటిస్తూ భారతీయ రచయితల గ్రంథాల పట్ల రష్యన్‌లు ఆసక్తి చూపుతున్నారంటూ టాగూరు గ్రంథాలు ఇప్పటికి నాల్గు వాల్యూములుగా (ఒక్కొక్క వాల్యూం 2 లక్షల కాపీలు) ప్రచురింపబడినట్లు తెలిపాడు, మొత్తం రష్యాలో 71 భాషలున్నాయి పాఠశాలల్లో ఇంగ్లీషు, జర్మన్, ఫ్రెంచి భాషల పరనానికి కూడా ఏర్పాట్లు కలవు, అలాగే హిందీ, సంస్కృత భాషలను 7 వ తరగతినుండి అభిమాన భాషలుగా చదివేందుకు రష్యా ప్రభుత్వం అవకాశం కల్పించబోతున్నట్లు ఎవోచకోస్కీ అన్నాడు, రామాయణ మహాభారతాలు, కాళిదాస శకుంతలం టాగూర్ రచనలు, ప్రేంచంద్ గ్రంథాలు అబ్బాస్ ముల్కరాజ్ రచనలు మున్నగువాటి రష్యన్ ప్రచురణలను గమనిస్తూ ఒక విలేఖరి గాంధీజీ ఆత్మకథ రష్యాలో ప్రచురింప బడిందా అని ప్రశ్నించగా ఎవోచకోస్కీ ఆ సమాచారం తనకు తెలియదన్నారు

ప్రీవ్యూ సందర్భంగా అల్పాహార విందు జరిగింది (నూ వి)

సజ్జాపురంలో అగ్ని ప్రమాదం

దాదాపు 20 వేల వరకూ నష్టం

హైద్రాబాదు, జూన్ 17

పశ్చిమ గోదావరి జిల్లా సజ్జాపురములో జూన్ 15 వ తేదీన జరిగిన అగ్ని ప్రమాదంలో 12 కుటీరాలు కాలిపోయినాయి, 40 బస్తాల ధాన్యం 2 వేల రూపాయల విలువైన కరెన్సీ నోట్లు కూడా మంటల్లో బూడిదయ్యాయి

ఈ అగ్ని ప్రమాదంవల్ల ఏర్పడిన మొత్తం నష్టం 20 వేలవరకు ఉంటుందని అంచనా వేయబడింది

న్యూసైన్స్ కళాశాల అప్‌గ్రేడింగ్

బార్లింగే విద్యా ధర్మకర్తృత్వ సమితి నుండి 25 వేలు విరాళం

హైద్రాబాద్, జూన్ 17

న్యూసైన్స్ కళాశాల అప్‌గ్రేడ్ చేసి మూడేళ్ళ డిగ్రీ కోర్సులోని మొదటి సంవత్సరపు కోర్సును ప్రారంభించాలని డా॥ జి. ఎస్ మేల్కోట్టే ఇంట సమావేశమైన నూతన విద్యా సమితి కార్యవర్గం నిర్ణయించింది గణిత శాస్త్రంలోను, బయాలజీలోను రెండో కయూనిట్‌ను పెంచాలని కూడా నిశ్చయింపబడింది

బార్లింగే విద్యా ధర్మకర్తృత్వ సంఘంవారు న్యూసైన్స్ కళాశాల కోసం 25 వేల రూపాయలు విరాళంగా ఇవ్వ నిశ్చయించారు నూతన విద్యాసమితి యీ విరాళాన్ని స్వీకరిస్తున్నది

సిద్దిపేట, కరీంనగర్ కళాశాలల లీనీకరణ విషయం వచ్చే సమావేశానికి వాయిదా వేయబడింది అప్పటికి లీనీకరణకు సంబంధించిన నిబంధనలు తయారు చేయబడుతాయి

నూతన విద్యా సమితి ఆధ్వర్యాన వెనుకటి హైద్రాబాద్ రాష్ట్ర ప్రాంతంలో 4 కళాశాలలు నిర్వహింపబడుతున్నట్లు

పట్టు పరిశ్రమ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ ధనసహాయం

న్యూఢిల్లీ, జూన్ 17

పట్టు పరిశ్రమాభివృద్ధికి భారత ప్రభుత్వం ఆరు రాష్ట్రములకు మొత్తము 4 లక్షల రూపాయలు గ్రాంటులను మంజూరు చేసింది ఉత్తర ప్రదేశ్‌కు ఒకటిన్నర లక్షలు, ఒరిస్సాకు 50,000 మైసూరుకు 10 000, అస్సాంకు 22,000, మధ్య ప్రదేశ్‌కు 36,000 రూపాయలు మంజూరు చేయబడ్డాయి

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తిరిగి ప్రారంభం

నవాబ్ అక్బర్ యార్జంగ్ మృతికి సంతాప ప్రకటన

హైద్రాబాద్, జూన్ 17

ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు 8 వారాల వేసవి సెలవుల అనంతరం నేడు తిరిగి ప్రారంభింపబడింది జడ్జీలందరూ తమ పనులలో చేరారు

మాజీ హైద్రాబాద్ హైకోర్టు న్యాయమూర్తి నవాబ్ అక్బర్ యార్జంగ్ మృతిపట్ల నేడు సంతాపం వెల్లడించబడింది ప్రభుత్వ ప్లీడర్ శ్రీ శేషాచలపతి నవాబ్ అక్బర్ యార్జంగ్ మృతిని గురించి ప్రస్తావించగా చీఫ్ జస్టిస్ శ్రీ కోకా సుబ్బారావు, జస్టిస్ ఎం ఏ అన్సారీలు తాము కూడా సానుభూతిని ప్రకటించారు

ఒక నిమిషం మౌనం వహించబడింది

రిజిస్టర్‌లో సంతకం పెడుతూ ఎం. ఎల్ ఏ. మృతి

బొంబాయి శాసన సభలో సంతాప ప్రకటన

బొంబాయి, జూన్ 17

అసెంబ్లీ సమావేశానికి తాను హాజరైనట్లుగా రిజిస్టరులో సంతకం పెట్టుతూ యీ సాయింత్రం అమ్రేలీ జిల్లానుండి ఎన్నికైన కాంగ్రెస్ ఎంఎల్ ఏ డా॥ హరిప్రసాద్ భట్ అకస్మాత్తుగా గుండె జబ్బుతో మరణించారు

ఈ బొంబాయి శాసనసభా ప్రారంభమైన పిమ్మట ముఖ్య మంత్రి యీ మరణ వార్తను ప్రకటించారు మృతునిపట్ల సానుభూతి సూచకంగా సమావేశం అరగంట వాయిదాపడింది

నేటి సాయంత్రమే మృతునికి అంత్యక్రియలు జరిగాయి

శీతజ్వర నిరోధం

డాక్టర్ ఎమ్. ఎస్. చాఢా

[ఢిల్లీ ఆరోగ్యశాఖ డైరెక్టరు]

ప్రస్తుతం దేశాన్నంతటినీ కలవరపరుస్తున్న పెద్దనమస్య శీతజ్వరం కొన్ని నెలల క్రితం జపానుదేశంలోతలఎత్తింది తరువాత హాంగ్‌కాంగ్, సింగపూరు, మనిలా, తైపే, ఆగ్నేయాసియాలోని మరికొన్ని ప్రాంతాలలో వ్యాపించింది అది అలా ప్రయాణంచేస్తూ మన దేశానికి వచ్చింది తదిపిను రోజుల క్రిందట కుద్రాను, బొంబాయి, కలకత్తా రాజధాని న్యూఢిల్లీలలో ఈజాడ్యం పాకింది దేశంలోని ఇతర ప్రాంతాలలోనుంచి కూడా దీని వ్యాప్తిని గురించి వార్తలొస్తున్నాయి

ఈవ్యాధి రావటం యిదే కొత్త కాదు. పోయిన శతాబ్దాలలోనూ, అంతకు ముందు కాలంలో కూడా వివిధ దేశాలలో ఈవ్యాధివ్యాపించి అనేకుల్ని పొట్టను పెట్టుకున్న సందర్భాలుగతచరిత్రలోఅనేకంచూశాం 1918 1920 మధ్య కాలంలో ప్రపంచ ప్రళయం యుద్ధము ముగిసిన వెంటనే ఇంచుమించు అన్ని దేశాలూ ఈ మహమ్మారికి గురి అయ్యాయి దాదాపు కోటిమంది దాకా ఆహుతి అయ్యారు

అదృష్టవశాత్తు ప్రస్తుతం పరిస్థితి అంత తీవ్రంగా లేదు వ్యాధి విస్తారంగా పాకిపోయినా చాలా తక్కువ మందిని బలితీసుకుంది

అంటువ్యాధి

శీతజ్వరం అంటువ్యాధి దీని గుణాలు అమాంతం జ్వరంముంచుకు వచ్చేస్తుంది కొన్ని సందర్భాలలో దలితో బాటు వస్తుంది తలనొప్పి, వడిశం, గొంతునొప్పి ఉంటాయి వ్యాధిసోకిన వాడికి ఒళ్ళంతా ముఖ్యముగా వీపు నొప్పులువచ్చి పడిపోతాడు ఊపిరి ఆడక పోవడం సాధారణంగా జరగదుగానీ, గొంతుక ఎండిపోయి నట్లుండి కొప్పిగా ఉంటుంది వ్యాధి తీవ్రతనుబట్టి జ్వరం ఒకరోజు నుంచి ఆరురోజులదాకా ఉండొచ్చు తీవ్రంగాలేని పక్షంలో రోగి మూడు నాలుగు రోజులలో లేక అయిదు రోజులలో కోలుకోవచ్చు.

'వైరస్' అనే అతి సూక్ష్మక్రిమి శీతజ్వరానికి కారణం దీన్ని సాధారణ సూక్ష్మదర్శినిలోంచి చూస్తే కనబడదు శీతజ్వరానికి సంబంధించిన వైరస్ ఎ బి అనే రెండురకాలు ఈమధ్య సి అనే మరొక రకాన్ని గుర్తించారు ప్రస్తుత శీతజ్వరం 'ఎ' జాతిలోని ఒక కొత్తరకం ప్రభావం

తీవ్రంగా ఉన్నా లేకపోయినా ఈజ్వరం తగిలిన మనిషి, దీన్ని అంటువ్యాధిగా మార్చడానికి కారకుడవుతాడు ఈరోగి యొక్క ఉమ్మిలోనూ చీమిడిలోనూ వైరస్ ఉంటుంది

మనూచీకం, పొంగు వ్యాధుల కీటకములవలెనే, ఈవైరస్ పరిసర ప్రాంతాల్లో కూడా జ్వరాన్ని వ్యాపింపచేస్తుంది ఒక్కచోట తలఎత్తిందంటే ఈజ్వరం మహా వేగంతో వ్యాపించగలదు

జ్వరసూచనలు కనబడేకాలం- దీన్ని 'పొదిగే కాలం' అంటారు 24 నుండి 72 గంటలదాకా ఉంటుంది

నివారణా పద్ధతులు

వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉన్నవారు ఈవ్యాధి ఉన్నప్రాంతాల్లోకి వెడితే ఈజ్వరం సులభంగా అంటుకునే ప్రమాదంఉంది అందువల్ల ఆయా ప్రాంతాల్లో అందరూవ్యక్తిగతంగా కూడా అది తమ బాధ్యతే అని భావిస్తూ సహకరిస్తే వ్యాధిని కలుముట్టుకు అరికట్టగలం

రోగుల్ని ప్రత్యేక స్థలాల్లో వేరే ఉండడం అవసరం జ్వరం తగిలిన వెంటనే మీ ప్రాంతంలోని ఆరోగ్యాధికారికి తెలియజేయాలి రోగియొక్క ఉమ్మి చీమిడి ఉన్నచోట్లు, డెట్టాల్ ఫీనైల్‌లాటి క్రిమిహరకాషాయాలతో శుభ్రంగా కడిగెయ్యాలి రోగి వాడుతున్న చేతి రుమాళ్ళు మొదలైన గుడ్డలు మనలుతూన్న పడినీళ్ళలో నానేసి ఉతకాలి రోగి ఉన్న ప్రాంతాలకు నర్సులు, తదితర పరిచర్య చేసేవారు తప్ప ఎవ్వరూ వెళ్ళకూడదు వారైనా అంటువ్యాధిసోకకుండా ముఖానికి ఏదైనా కప్పుకని ఉండటం మంచిది

జ్వర తీవ్రత లేకపోయినా వైద్యులు పూర్తిగా కోలుకున్నాడని చెప్పేదాకా రోగిని పక్కమీదేముంచాలి

ఇతరులు దగ్గరగా పుణ్నప్పుడు ఉమ్మడంగాని, ముక్కు చీదుకోవడం, దగ్గడంగాని చెయ్యకూడదు తువ్వాళ్ళు, అద్దాలూ, భోజనార్థం ఉపయోగించబడే కంచాలు, పళ్ళాలూ, గ్లాసులూ, ఎవరికి వారు ప్రత్యేకంగా వుంచుకొని వాడుకోడం మంచిది క్రమబద్ధతిలో జీవించేవారూ శుభ్రమైన అలవాట్లు గలవారూ, మంచి ఆహారంతినేవారు, ధారాళంగా గాలివచ్చే గృహాల్లో ఉండేవారు, ఈ అంటువ్యాధికి సాధారణంగా గురికారు కానీ వ్యక్తి పరిశుభ్రతలేని ఖారనీ, సమగ్ర ఆహారము తినక ఒక్కగానొక్కడే నీరసులనీ, గాలీవెలుతురూ సరిగ్గారాని పిరక సూళ్ళలాంటి కొంపల్లో ఉండేవారిని ఈ అంటువ్యాధిఆక్రమణతోపలకరించి కూడా ఉండటానికి ముచ్చటపడుతుంది క్రిక్కిరిసిపోయిన ఇళ్ళల్లో ఉండకూడదు విపరీతమైన ఎండలోనయినా చలిలోనయినా తిరగకూడదు. నిరసం రానీయకూడదు-

సరిఅయిన వాక్సినేట్‌తో టీకాలు వేయించుకుంటే కొంతవరకూ కుంచిదే. ఇంతకు ముందే చెప్పినట్లు శీతజ్వరానికి కారణమైన వైరస్‌లో చాలా తెగలున్నాయి ఒక తెగవల్ల వచ్చిన జ్వరానికి, మరొక రకము వాక్సినేట్‌తో టీకాలిస్తే పనిచెయ్యకపోవచ్చు వ్యాధి ప్రాంతాలనుంచి వ్యాధిలేని చోట్లకి ప్రయాణంచేసే వారికి ఈ వాక్సినేట్‌లు ఉపయోగకరంగా ఉండవచ్చు

టీకాలు వేసిన వారంరోజులకి గానీ దాని ప్రభావం కనబడదు వ్యాధి నిరోధక శక్తి కొన్ని నెలల పాటు మాత్రమే ఉంటుంది

వ్యాధి వచ్చే ప్రమాదం ఉన్న చోట్లలోతప్ప వ్యాధిదోరిమధ్యన తిష్ఠవేసి కూచున్న తరువాత టీకాలు వేసి ఏమిలాభం?

రోగికోలుకున్న తరువాత కూడా అతడు వాడే దుస్తుల్ని పాత్రల్ని కెట్టాల్, ఫీనైల్‌లాటి క్రిమిహరకాషాధాల్లో 2 గంటలసేపు నానేసి శుభ్రపరచి వాడాలి ఇంటిలోని కుర్చీలూ బల్లలూ, మంచాలూ ఎండలో అరుబయట కొన్నిగంటలు ఉంచాలి గది తలుపులూ కిటికీలూ, రోజంతా తెరచిఉంచి బాగా గాలి వచ్చేట్టు చూసి గదంతా క్రిమిహారకాషధాలతో కడిగి ఎండనివ్వాలి

సమ్మర్ధంలోకి వెళ్ళకండి

ఇకస్థూలంగాచూస్తే పబ్లారోగ్యం దృష్ట్యా రోగుల ఇతరజనంతో కలవకుండా చూడాలి వ్యాధి ఉన్న ప్రాంతాలనుంచి వ్యాధిలేని ప్రాంతాలకు రాకపోకలు సాధ్యమయినంత వరకూ తగ్గించాలి- అనలు సినిమాలు నాటకశాలలూ, సంతలూ, సమావేశాలూ, ఈత కొలనులూ, పాఠశాలలూ, కార్యాలయాలూ సాధ్యమైనంతవరకూ మూసివేస్తేనే మంచిది ఎన్ని ప్రయత్నాలు చేసినా ఇలాటి చోట్లలో సమ్మర్ధం రద్దీ లేకుండా చేయడం కష్టం ఇంకాక బస్సులూ రైళ్ళూ మొదలయిన బాటిల్లోజనం క్రిక్కిరిసి ఉండకుండా చూసుకోవాలి ఎందుకంటే ఈ అంటువ్యాధి వ్యాపించడానికి అట్టేకాలం తీసుకోదు- జ్వరం తగిలిన వాడి దగ్గర కాసేపుంటేచాలు, ఈవ్యాధిరెండోవాడిని కూడా వరిస్తుంది

ఈ విధానాలు చాలా కఠినంగా ఉండవచ్చు గానీ, ప్రజారోగ్యానికి భంగం కలుగకుండా వ్యాధి వ్యాప్తి క్రిమిందకుండా ఉండేట్లు చూసుకోవడం మనం ముఖ్యంగా దృష్టిలో ఉంచుకోవాలి

కెమికల్ ఇంజనీరింగ్ టెక్నాలజీ

సాంకేతిక నిపుణులకు ఉద్యోగావకాశాలు

న్యూఢిల్లీ జూన్ 17

వచ్చే అయిదు సంవత్సరాలలోను దేశం మొత్తంమీద కెమికల్ ఇంజనీరింగు, టెక్నాలజీలలో శిక్షణ పొందిన నిపుణులకు చాలా గిరాకీ ఉండవలదని దాదాపు 2500 మంది వరకైనా కావలసిఉంటారని కార్మిక మంత్రిత్వశాఖ వారు ఒక పత్రికా కరపత్రంలో తెలియజేశారు. ప్రభుత్వ వ్యాపారరంగంలోను, ప్రైవేటు వ్యాపారరంగంలోను స్థాపించబడగల రసాయనిక, పారిశ్రామికసంస్థలతో ఈసాంకేతిక నిపుణులఅవసరం చాలా ఉందని స్వయంగా చిన్న చిన్న రసాయనిక, పారిశ్రామిక సంస్థలను స్థాపించదలచుకున్న వారికి ప్రభుత్వం అప్పుచ్చి తోడ్పడగలదనీ కూడా ఈకరపత్రంలో సూచించబడింది ప్రతుకుతెరువుకు క్రొత్త వృత్తులు అనే శీర్షిక కింద కార్మిక మంత్రిత్వశాఖ వారు పెక్కు వృత్తులను గురించి మార్గదర్శకముగా ఉండేట్టు వెలువరుస్తున్న అనేక కరపత్రాలలో ఇది ఒకటి ఈ కరపత్రాలు ఒక్కొక్కదానిలో ఒక్కొక్క వృత్తిని గురించి శిక్షణావకాశాలు, ఉద్యోగావకాశాలు, సంపాదనకు గల అవకాశాలు వివరించబడ్డాయి అలాగే బడివంతులు కావడానికి గల అవకాశాలను వివరిస్తూ ఇంకొక కరపత్రం వెలువరుపబడింది దేశం మొత్తం మీద పదిలక్షలమంది పారిశ్రామికోపాధ్యాయుల కొరత ఏర్పడిందని కనీసఅర్హతలుగల ప్రతి వారికి ఉద్యోగం లభించగలదని అందులో పేర్కొనబడింది దేశంలో ఇంగ్లీషు, హిందీ, ఇతర దేశభాషలలో స్టెనోగ్రాఫర్ల కొరత చాలా హెచ్చుగావుంది కనుక కనీస వేగంగల సంక్షిప్త లేఖకుల కందరికీ త్వరలోనే తప్పకుండా ఉద్యోగాలు లభించగలవని ఇంకొక కరపత్రంలో పేర్కొనబడింది ఈశీర్షికకింద పెటరనరీ డాక్టర్ హెల్పు ఎజిటర్, మిడ్‌వైఫ్, వాక్సినేటర్, వాటరన్‌మేకర్, టర్నర్, ఎలక్ట్రీషియన్, రేడియో టెక్నీషియన్, ట్రాక్టరు ఆపరేటరు, శిల్పి వగైరా పెక్కు వృత్తులకు సంబంధించిన కరపత్రాలు వెలువడ్డాయి.

ఖర్చుపై పన్ను

నిబంధనల వివరాలు

న్యూఢిల్లీ, జూన్ 17

ఇంతవరకూ రాబడిపై మాత్రమే పన్ను ఉండేది. ఇప్పుడు ఖర్చుపై కూడా పన్ను వేయబడింది పన్ను కట్టనక్కర లేకుండా ప్రతివ్యక్తి కొంతమొత్తాన్ని ఖర్చు పెట్టుకోవచ్చును ఈ మొత్తం కుటుంబంలో సభ్యులసంఖ్యనుబట్టి నిర్ణయింపబడుతుంది అయితే ఆ నిర్ణీత మొత్తం కంటే ఖర్చు ఎక్కువైనప్పుడు ఆపై మొత్తంపై పన్ను విధింపబడుతుంది. పొదుపుచేసిన మొత్తంపైనా, పెట్టుబడిగా పెట్టిన సొమ్ముపైనా ఈపన్ను పడదు సాలుసరి ఖర్చు 24 వేల రూపాయలకు మించని వ్యక్తులు ఈ పన్నులు చెల్లించనక్కరలేదు

వ్యక్తిగతంగా ఎక్కువ సొమ్మును ఖర్చుపెట్టకుండా పొదుపుచేసేందుకు వారికి తగు ప్రోత్సాహ మివ్వడమే ఈ పన్ను లక్ష్యం అయిన ఖర్చుచేసిన మొత్తం పరిమార్గంగా నమోదిందబడినా సరే ఆఖర్చుపై పన్ను విధించబడుతుంది

ఈపన్ను వ్య